సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
మంగళవారం • 27 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 211 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



ముగిసిన ముచ్చట

• ఆర్భాటాలతో సీఐఐ సదస్సు నిర్వహణ • మూడు రోజులకు భారీగా వ్యయం
• పెట్టుబడులే లక్ష్యంగా.. భారీగా ఒప్పందాలు



మూడు రోజుల పాటు కుదిరిన ఒప్పందాలు 734. మొత్తం పెట్టుబడుల విలువ రూ.4,39,765 కోట్లు. ఈ పెట్టుబడులతో మొత్తం 11,02,125 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు.

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పెట్టుబడులే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి సీఐఐతో కలిసి నిర్వహించిన అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు అట్టహాసం, ఆర్భాటంగా సోమవారం ముగిసింది. మూడు రోజులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు, ఇందుకు చేసిన ఖర్చు రూ.కోట్లు. లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరుగుతాయని సర్కారు ప్రకటిస్తున్నా అవి ఎంతమేరకు ఆచరణలోకి వస్తాయన్నది అనుమానమే. గతంలో నిర్వహించిన రెండు సదస్సుల ఫలితం నిరాశజనకమే. తొలి రోజు రూ.41,176 కోట్ల పెట్టుబడులకు 80 ఎంఓయూలు, ఉపాధి 98,291, రెండో రోజు ఆదివారం సుమారు మరో రూ. 1,77,638 కోట్ల పెట్టుబడులకు వివిధ సంస్థలు 285 ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. 2,86,371 మందికి ఉపాధి కల్పించనున్నారు. కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలతో పాటు సుమారు 40 దేశాలకు చెందిన మంత్రులు, ప్రతినిధులు హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, అశోక్ గజపతిరాజు, సురేష్ ప్రభు, తదితరులు హాజరయ్యారు. గత రెండేళ్ళ రూ. లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. కానీ అందులో 10 శాతం కూడా కాలేదు. ప్రతి ఏడాది రెట్టింపు పెట్టుబడులకు ఒప్పందాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. లెక్కల గారడీతో లక్షల కోట్లకు దాటించేశారు. సదస్సులతో ప్రభుత్వం కుదుర్చుకునే ఒప్పందాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు గత రెండు ఏళ్ళ ఎంఓయూలు కుదుర్చుకున్న వారు గాని, ఆయా దేశాల ప్రతినిధులుగాని ఈసారి సదస్సు వైపు తొంగిచూడలేదని చెబుతున్నారు. అయితే ఈ సదస్సులో రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన ప్రతినిధులకు విశాఖ అందాలు చూపించారు. విందు, వినోదాలు ఏర్పాటు చేయడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది.

నాటి ఒప్పందాలేమయ్యాయి...

రానున్న రోజుల్లో విశాఖ ప్రగతి సాధిస్తుంది. రూపు రేఖలు మారిపోతాయి. కొత్త పరిశ్రమలు వస్తాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. గత రెండు సదస్సుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పి మాటలివి. ఏళ్లు గడిచిపోయాయి. కానీ నేటికీ ఒక్క సంస్థ కూడా విశాఖకు రాలేదు. ఒక్కో బృందం వచ్చి పర్యాటక ప్రాంతాలు చూసినట్టు వచ్చి వెళ్తున్నారే తప్ప ఏమి ఒదగలేదు. పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తాయి అని మాటలు చెప్పడం తప్ప ఇప్పటివరకు కార్యరూపం

మిగతా 2లో ▶

సీఐఐ సదస్సులో శ్రీశ్రీ రవిశంకర్



మూడో రోజు సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురువు శ్రీశ్రీ రవిశంకర్‌ను సన్మానిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు -న్యూస్‌లీడర్, విశాఖపట్నం



భర్తను హత్య చేసిన
భార్య
భీమిలిలో ఘటన

విశాఖ క్రైం, న్యూస్‌లీడర్: విశాఖలోని భీమిలిలో ములకుద్దులో దారుణం చోటుచేసుకుంది. భర్తను భార్య హత్య చేసింది. కుటుంబ కలహాలే కారణంగా స్థానికుల ద్వారా తెలిసింది. ములకుద్దులో అప్పలస్వామి, ధనలక్ష్మి దంపతులు నివాసుముంటున్నారు. గత కొంతకాలంగా కుటుంబ తగాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో భార్య ధనలక్ష్మి భర్త అప్పలస్వామిని హతమార్చింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహన్ని పరిశిలించి పోస్టుమార్టంకు తరలించారు. నిందితురాలు ధనలక్ష్మ పోలీసు ఎదుట లొంగిపోయింది. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆఖిరి చూపు కోసం

• శ్రీదేవి భౌతికకాయం తరలింపులో మరింత జాప్యం • సాయంత్రం ముంబైకి

ముంబై: బాలీవుడ్ నటి శ్రీదేవి భౌతికకాయం ఈరోజు సాయంత్రం (దుబాయ్‌లో మధ్యాహం రెండు గంటలు) నాలుగు గంటలకు ముంబైకు బయలుదేరనున్నట్లు దుబాయ్ కాన్సులేట్ అధికారులు తెలిపినట్లు ఖలీజ్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఫోరెన్సిక్ రిపోర్ట్సు, ఇమ్మిగ్రేషన్, ఎంబాల్మింగ్ వంటి ప్రక్రియలు 4 గంటల్లో పూర్తవుతాయని, అనంతరం శ్రీదేవి పార్థీవ దేహాన్ని ప్రత్యేక విమానంలో భారత్‌కు పంపించనున్నట్లు దుబాయ్‌లోని భారత్ కాన్సులేట్ అధికారులు తెలిపారు. కాగా ఇవాళ ఉదయం నుంచి శ్రీదేవి భౌతిక కాయం దుబాయ్ ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్‌లో ఉంది. శ్రీదేవి భౌతికకాయాన్ని చివరిసారిగా చూసేందుకు ఆమె బంధువులు, అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తున్నారు. ఆదివారం నాటికే ఆమె భౌతికకాయం మంబయికి చేరుకోవచ్చని వార్తలచ్చినా, సోమవారం ఉదయం కూడా చేరుకోలేదు. సోమవారం ఉదయం ఫోరెన్సిక్ రిపోర్టులు రాగానే, భౌతికకాయాన్ని ఎంబామింగ్ కోసం తరలించారు. తర్వాత ముంబయి పోలీసులు డెత్ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. దుబాయి ఇమ్మిగ్రేషన్ అధికారుల లాంఛనాలు పూర్తయిన అనంతరం భౌతికకాయాన్ని అందజేస్తారు.

భౌతికకాయం తరలింపులో.. ఎంబాల్మింగ్: ఫోరెన్సిక్ రిపోర్ట్ అందిన వెంటనే భౌతికకాయం దెబ్బతినకుండా కొన్ని ప్రక్రియలు నిర్వహిస్తారు. దీనిని ఎంబాల్మింగ్ అంటారు. ముహైస్ని ఎంబాల్మింగ్ సెంటర్‌లో దీనిని నిర్వహిస్తారు. దీనికి 90 నిమిషాల

మిగతా 3లో ▶

మరో భారీ
కుంభకోణం
పంజాబ్ సీఎం అల్లుడిపై సీబీఐ కేసు నమోదు



లక్నో : ప్రభుత్వ రంగ బ్యాంకులో మరో భారీ కుంభకోణం వెలుగు చూసింది. ప్రభుత్వ రంగ బ్యాంకు ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (ఓబీసీ)కు రుణాల ఎగవేతకు సంబంధించి సీబీఐ తాజాగా మరో కేసు నమోదు చేసింది. ప్రైవేట్ చక్కెర ఉత్పాదక సంస్థ శింభోలీ షుగర్స్ ఓబీసీకి రూ.109 కోట్ల మేర రుణాలు ఎగవేసిన కేసులో పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ అల్లుడు, శింభోలీ షుగర్స్ డిప్యూటీ డైరెక్టర్ గురుపాల్ సింగ్ కీలక నిందితుడుగా ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంస్థ శింభోలీ షుగర్స్ రుణాల చెల్లింపులో విఫలంకావడంతో ఓబీసీ సీబీఐకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో పంజాబ్ సీఎం కుమార్తె జై ఇందర్ సింగ్ భర్త, కంపెనీ డిప్యూటీ డైరెక్టర్లలో ఒకరైన గురుపాల్ సింగ్, శింభోలీ సీఎండీ, సీఈవో, సీఎఫ్‌వో సహా,13 మందిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. మొత్తం ఎనిమిది కంపెనీల్లో గురుపాల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. 20111 లో చక్కెర రైతులు 5700మందికి సహాయం చేసే ఉద్దేశంతో ఆర్‌బీఐ పథకంకింద 150కోట్ల మేర రుణం మంజూరైంది. అయితే ఈ మొత్తం రైతులకు పంపిణీ చేయకుండా

మిగతా 2లో ▶

మార్చి 4న లక్ష పెళ్లిళ్లు!

3లో

ఎవరా గవర్నర్

దక్షిణాది రాష్ట్ర గవర్నర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు

హైదరాబాద్ : దక్షిణాది రాష్ట్రానికి చెందిన ఓ గవర్నర్‌పై వేధింపుల ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. గవర్నర్ తన కోరిక తీర్చాలంటూ తనతో అసభ్యంగా ప్రవర్తించారని... రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ మహిళా ఉద్యోగి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై కేంద్రం సీరియస్‌గా ఉందట. కేంద్ర హోంశాఖ విచారణ కూడా ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణల్లో నిజమెంతో తేల్చే పనిలో ఉన్నారట. ఒక వేళ ఏవైనా ఆధారాలు

మిగతా 2లో ▶

భారికేడ్‌ను ఢీకొన్న
ప్రభుత్వ వాహనం



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:

రాంగ్ రూట్లో వస్తే ఫైన్ విధిస్తాం. హెల్మెట్లు పెట్టకపోతే జరిమానాలు అన్న ట్రాఫిక్ సిబ్బందికి మరి ప్రభుత్వ కార్యాలయ వాహనం ఏకంగా భారీవాహనాలు వెళ్లకుండా ఉన్న బారికేడ్‌ను ఢీకొనడంపై ఒక్కసారిగా స్థానికులు ఉలిక్కిపడ్డారు. స్థానికుల వివరాల మేరకు ఇక్కడ ఎన్ఏడి కొత్త రోడ్డు జంక్షన్, ఎన్ఎస్‌టిఎల్ గేట్ ఎదురుగా శాంతినగర్‌కు వెళ్ళు మార్గంలో భారీ వాహనాలు వెళ్లకుండా ఉండేందుకు రహదారి మార్గం అధికారులు బారెక్ట్సను ఏర్పాటు చేశారు. సోమవారం వేకువ జామున రైల్వే స్టేషన్ పోస్టాఫీసు నుండి పాస్ పోర్టు కార్యాలయానికి వెళ్లవలసిన తపాలా కార్యాలయ వాహనం బారికేడును ఢీకొంది. ఒక్కసారిగా తపాలా కార్యాలయ వాహనం ఢీకొనడంతో బారికేడ్స్ అక్కడికక్కడికే విరిగిపడి పక్కనే ఉన్న భారీ విద్యుత్ స్తంభం నెలకొరిగింది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం లేకుండా పోయింది. ఒక ప్రభుత్వ కార్యాలయ వాహనమైన డ్రైవర్ నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి నిబంధనలు విరుద్ధంగా ఈ విధమైన బారికేడును ఢీకొనడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు, వాహన డ్రైవర్‌తో స్వల్ప వివాదం చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో తపాలా కార్యాలయ సిబ్బంది చొరవతో భారీ క్రేన్ సహాయంతో బారికేడ్లు తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

అక్కరకురాని
ఆంధ్రా హీరోలు

విభజన హామీలపై నోరుమెదపని నటులు
సంబంధం లేదన్నట్లు హైదరాబాద్‌లోనే తిష్ట
అంతో ఇంతో తెలంగాణవారే నయం



అమరావతి : రాజధాని కూడా లేకుండా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆంధ్రాహీరోలు కలిసిరావడం లేదు. విభజన హామీలు అమలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కులు తదితర అంశాలపై తమ వంతుగా కూడా నోరుమెదపడం లేదు. కనీస మద్దతు తెలపడం లేదు. పక్క రాష్ట్రమైన తమిళనాడులో ప్రజలకు, రాష్ట్రానికి ఎటువంటి సమస్య వచ్చినా చిన్నాపెద్దా అనే తేడా లేకుండా సినీపరిశ్రమకు చెందినవారంతా ముందుకు వచ్చి నడుం బిగిస్తారు. కానీ తెలుగు పరిశ్రమ అందుకు భిన్నమనే సంకేతాలు తెలియవస్తున్నాయి. చలన చిత్రపరిశ్రమలో దాదాపు మూడొంతులు మంది ఆంధ్రా ప్రాంతానికి చెందినవారే అంటే కేవలం నటీనటులే కాకుండా సాంకేతిక నిపుణులు, నిర్మాతలు కూడా తెలుగువారే అయినా ఎవరూ ఆంధ్రాపై మక్కువ చూపడానికి ముందుకురావడం లేదు. అంతో ఇంతో తెలంగాణ

మిగతా 2లో ▶

జగమే మాయ!



భారీ ఏర్పాట్లు.. ఒప్పందాలు.. హంగామా చేయడమే మా పని. ఉద్యోగాలు, కంపెనీలు ఎన్ని వచ్చాయో మాత్రం అడక్కండి.. !

సంచలన వార్తాపత్రిక

లీడర్

క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజిమెంట్

విశాఖపట్నం | మంగళవారం 27-2-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్ టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
మా IBL బ్యాంకులో పనిచేయుటకు టెలీ కాలర్స్ / ఆఫీస్ అసిస్టెంట్స్ రిసెప్షనిస్ట్ (F) 22 సం. ల లోపు వారు అర్జెంటుగా కావలెను. మంచి జీతం ఇవ్వబడును.
77939 03320
11353 21/2 - 28/2

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసి
హోటల్ అరిటాకు ఏసి వారిది
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

ఇంటిరియర్
మీ యొక్క ఇల్లు/ఆఫీస్ అందముగా మీకు నచ్చిన డిజైన్‌లో Wall Papers కొరకై సంప్రదించండి.
50Sft With including Making Charge 2,500/-
89781 89450
11419 22/2 - 29/2

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

చ॥ గ॥ 4,499/-రూ. లకే
విజయనగరం దగ్గరలో అలమండ వద్ద మీ సొంత ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం.
82977 62042
11359 25/2-04/3

కావలెను
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో జాబ్ చేయుటకు అనుభవం గల టెలీకాలర్స్ (F) కావలెను.
జీతం : 7000/- 10,000/- వరకు.
88867 35278
95739 74621
9599 24/2-03/3

కావలెను
భాగ్య శ్రీ రామ్ జ్యూయలర్స్ ద్వారక నగర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా, వైజాగ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను.
72869 41849
70755 40641
11357 23/2-02/3

కావలెను
శ్వేతా ప్లాస్టిక్ షాపు నందు పనిచేయుటకు
లేడీ వర్కర్స్ జీతం : 5000/-
లేడీ టైలర్స్ జీతం : 6000/-
93931 08015
99495 70033
9594 20/2 - 27/2

వెంటనే కావలెను
సిరి లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (స్త్రీలు) కావలెను.
- కుక్ (స్త్రీలు)
- అసిస్టెంట్ కుక్ (స్త్రీలు)

జీతంతో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం కలదు.
ద్వారకానగర్, విశాఖపట్నం
93934 54556
11059 16/2-3/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం కేవలం రూ.1500/-లతో గోవా యాత్ర మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11065 22/2 - 09/3

To-let
జనావాసం అధికంగా ఉన్న ఇసుకతోటలో 3 షాపులు అద్దెకు ఇవ్వబడును.
97034 62100
99851 02969
9595 20/2 - 27/2

Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐఎన్ఎస్ఐ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పీ నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11358 24/2-03/3

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11067 24/2-03/3

గార్డ్స్ కావలెను
ఓల్డ్‌గాజువాక, న్యూ గాజువాక, కూర్మన్నపాలెం సీతమ్మధార, ద్వారకానగర్ హెచ్.బి కోలనీ, పెదగంట్యాడ శ్రీకాకుళం, ఏళేశ్వరం ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, మరియు లేడి సెక్యూరిటి కావలెను.
9441283936, 8522095122
9596 21/2 - 28/2

రిటైర్డ్ ఉద్యోగులు కావలెను
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగంలో మరియు ప్రైవేట్ సంస్థలలో రిటైర్ అయిన (స్త్రీ/పు) ఉద్యోగులు కావలెను.
మీ అనుభవంనకు మా చిరు గౌరవం
KHAN C.E.O Dhattri Promoters & Developers Murali Naga, Birla jn., vizag
90009 28636
96401 86786
11360 25/2-4/3

Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐఎన్ఎస్ఐ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పీ నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

PLOT FOR SALE
విశాఖపట్నంలోని పకీరు తకియా పంచాయితీలో జగ్గరాజుపేట గ్రామంలో ఒక్క ప్రక్క దువ్వాడ విజ్ఞాన కళాశాల, ఇంకో ప్రక్క ఆర్టీసీ కాలనీ, ఎదురుగా ఎస్.టి.బి.ఎల్ కంపెనీల మధ్యన 8 సెంట్లు (400 గజాలు) స్థలం, రిజిష్టర్ విలువకే అమ్మకమునకు కలదు.
70756 94766
73826 02960
11423 25/2-4/3

ఉడా ప్లాట్స్ ఫర్ సేల్
విజయనగరం కలెక్టరేట్ ఆఫీస్ అతి దగ్గరలో ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరలకే అమ్మకంనకు కలవు. స్పాట్ రిజిష్ట్రేషన్, బ్యాంక్‌లోన్ సదుపాయం కలవు. విజయనగరం న్యూ బైపాస్ కి దగ్గరలో ప్రముఖ యూనివర్సిటీ ఆనుకుని ఉన్న లే అవుట్ లో 100 గజాలు ఇళ్ళ స్థలం కేవలం 2,80,000/- లకే (ఫిక్స్‌డ్ రేట్) స్పాట్ రిజిస్ట్రేషన్
9494518797,8501093538
9597 23/2-02/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2 - 12/3

కావలెను
మాదవధార ఉడా కోలనీ బియ్యం (రైస్) షాపులో కలాసీ/డోర్ డెలివరీ బోయ్స్ కావలెను
79892 62386
73968 81444
11356 23/2-02/3

ఉద్యోగ అవకాశాలు
ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో పనిచేయుటకు మేనేజర్స్, మేనేజర్ ట్రైనీస్, కొరకు స్త్రీ/పురుషులు ఉద్యోగులు, రిటైర్డ్, వ్యాపారంలో ఎక్స్‌పీరియన్స్ కిలిగిన 30+ కావలెను. మీ అర్హతను బట్టి ఆదాయం.
94405 59401
11502 26/2-05/3

కావలెను
మలేషియా స్టీల్ మిల్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన 20 నుండి 40 సం॥ వయస్సు మధ్యగల పాస్‌పోర్ట్ కలిగి ఉన్నవారు సంప్రదించగలరు.
93978 22550
11417 20/2-27/2

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న మల్టీ క్యుజిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్లు, వెయిటర్స్ కట్టర్స్ కావలెను
92466 69992
11355 23/2-02/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11064 20/2-7/3

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234
11057 15/2-2/3

హోమియో
చర్మ,కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

BUSINESS OFFER
"Extra Income Opportunity" With One -Time Shopping
REKHA
88853 23555
89198 32092
11420 22/2 - 1/3

WALK IN INTERVIEW
G.E.T. TRAINEES- 30 Posts (M/F) Engineers: (PG/ Degree/ Diploma) Mechanical, Civil, Electrical, Instrumentation, Chemical for Freshers & Exp.
MANAGEMENT TRAINEES / EXECUTIVE ENGINEERS - 20 Posts (M/F) (M.Sc / B.Sc / Diploma) Organic Chemistry, In Organic / Bio- Technology/ Bio- Chemistry for Q.C / Q.A/ R&D / Production & Maintence Divisions
TECHNICIANS/ HELPERS/ ASSISTANTS/ DTP/ MECHINIST/ COMPUTER OPRATORS- 15 Posts (M) (For ITI / Diploma) for Welders, Fitters, Boilor Operators, Mechinest, Turnors
SUPERVISORS / INSPECTORS/ LAB CHEMISTS, STORE ASST. - 10 Posts (M) Above Relevent Field with experience 2 years & above
RECEPTIONIST / FRONT OFFICE EXECUTIVES / OFFICE ASSTS / TELE CALLER / FASHION DESIGNERS/ BEAUTICIANS/ COUNCELLLORS - 15 Posts (F) For Freshers/ Experience 1 year in same field
ACCOUNTS & FINANCE OFFICERS / ASSISTS/ MARKETING EXECUTIVES - 15 Posts (M) M.Com / B.Com (Freshers or Exp.in same field)
PERSONAL / ADMINISTRATIVE MANAGER/ OFFICERS / H.R. EXECUTIVES - 8 Posts (M)
LAISION / UTILITY/ LOGISTIC/ WELFARE / INTERIOR DESIGNER / INDUSTRIAL RELATION / P.R.O.S/ PLACEMENTS/ OFFICERS - 10 Posts (M) (MBA / P.G. DIPM/ IRPM/ HRM / DPM or in relavent field, Freshers of Experinced) for Manager/ Officers/ Assistants/ Executive Posts.
CITY JOBS & PLACEMENT
Upstair DTDC Courier, Top Floor, NAD-X Road Jn., VSP-9
Ph: 0891- 2750216
9593 21/02 - 28/02


కావలెను
గాజువాక మరియు మధురవాడ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ రోజుకి 12 గం॥
76589 85898
88868 64343
11066 23/2-02/3

కావలెను
సుజాతనగర్, కంచరపాలెం, మర్రిపాలెంలో బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, కుక్స్ క్లీనింగ్ బాయ్స్ కావలెను
74167 92939
89192 15015
11501 25/2-4/3

కావలెను
మురళీనగర్ బేకరీలో పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ సేల్స్ బోయ్స్ కావలెను.
91773 99985
11422 23/2-02/3

WALK-IN-INTERVIEW
A Fast Growing Organisation, Working A.P&Telangana. Open New Branches @Dwarakanagar, Madhurawada, Nad, Gajuwaka, Pendurthi. First Time in Vizag
1. AGM'S M/F-10 Posts
2. Probhitionary Officers M/F-10 Posts
3. Front Office Executives (F) -2 Posts
Interviewes On 25th on Wards
97010 24290
9598 23/2-02/3

లీడర్
చదవండి ! చదివించండి!!


20-3-18 : శ్రీలంక
6 రోజులు టిక్కెట్టు : రూ.38,500
28-3-18 : ముక్తినాథ్
10 రోజులు . టిక్కెట్టు : రూ.23,500
18-5-18 : 1st Batch
01-6-18 : 2nd Batch
18-6-18 : 3rd Batch
బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి, అమృతసర్, ఢిల్లీ.
టిక్కెట్టు : రూ.18,500
2-5-18 : 4 జ్యోతిర్లింగాలు
సోమనాథ్, నాగేశ్వరం, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, రెండు ద్వారకలు : హరిద్వార్, ఋషికేష్
12 రోజులు : టిక్కెట్టు రూ.14,500
మా తదుపరి యాత్రలు అమర్‌నాథ్, సింగపూర్, మలేషియా
ఏ యాత్రకైనా మమ్ములను సంప్రదించండి

కొణతాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
98480 11028
11068 24/2-03/3

అక్కరకురాని ఆంధ్రా హీరోలు

(మొదటిపేజి తరువాయి)

నటులే ఆంధ్రాకు న్యాయం జరగాలంటూ ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలపై స్పందిస్తున్నారు. ఆంధ్రాకు హోదా అవసరం అంటూ ఇటీవల తెలంగాణ హీరో నిఖిల్ నినదించారు. హోదా కోసం గతంలో వైజాగ్‌లో జరిగిన నిరసన కార్యక్రమానికి తెలంగాణకు చెందిన సంపూర్ణేశ్‌బాబు మద్దతుగా వచ్చి అరెస్టు కూడా అయ్యారు. తెలుగు చిత్రపరిశ్రమ హైదరాబాద్‌లో ఉండడం, ఆంధ్రాలో ఇంకా పరిశ్రమ ఏర్పాటు అవకపోవడం పట్ల హీరోలు మూతిబిగించుకుని ఉన్నారనే అనుమానాలు కొంతమంది వ్యక్తం చేస్తున్నారు. అయితే విభజన తరువాత ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల మధ్య వైరుధ్యాలు మునుపటిలా లేవు. దాదాపు స్నేహపూరిత వాతావరణం అటు ప్రజల్లోనూ, ఇటు రాజకీయంగానూ అలుముకున్నది. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీకి హోదా కోసం, విభజన హామీల అమలు కోసం కేంద్రంపై ఉద్యమించినా తెలంగాణ ప్రజలు విభేదిస్తారనే సందర్భం ఎంత మాత్రమూ లేదు. పైపెచ్చు ఆంధ్రాకు న్యాయం చేయాలని ఇటీవల తెలంగాణ ఎంపీ కల్వకుంట్ల కవిత పార్లమెంట్‌లో ఆంధ్రా ఎంపీలకు మద్దతుగా మాట్లాడారు. ఇటువంటి సందర్భంలో ఏపీ కోసం ప్రజలను చైతన్యపరిచేందుకుగానీ, కేంద్రం ముందు వాణిని వినిపించేందుకు అవసరాన్ని బలపరిచేందుకు నటులు ముందుకు రావడం ఎంతో అవసరమని పలువురు మేధావులు, ప్రజాసంఘాల నేతలు సైతం అభిప్రాయపడుతున్నారు. రెండు రాష్ట్రాల్లోనూ సినిమా బిజినెస్ సరిసమానంగా జరుగుతోన్న తరుణంలో రెండు రాష్ట్రాలపైనా దృష్టి సారించాల్సిన నైతిక బాధ్యత నటులపై ఉంది. సినిమా షూటింగ్‌లు ఆంధ్రాలో జరుపుకుంటే పన్ను రాయితీలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడుతున్నది. సినిమాకు కనీసం ఒక్కషెడ్యూల్ అయినా ఆంధ్రాలో షూటింగ్ జరుపుకోండంటూ చలనచిత్ర, టీవీ కార్పొరేషన్ చైర్మన్ అంబికాకృష్ణ పలువురు హీరోలను అడిగారు. అయితే చూద్దాంలే అన్నట్లుగా తలూపారే తప్పా ఇంతవరకూ ఏదీ ఎక్కడా షూటింగ్ జరుగుతోన్న దాఖలాలు లేవు, చేయాలనే ఆలోచన కనబడటం లేదు. ఈ విధంగా అనువైన హైదరాబాద్ లోనే శుభ్రంగా ఉంటున్నారే తప్పించి ఆంధ్రాకోసం అడుగులు వేయడం లేదు ఆంధ్రాతారలు. జనసేన పార్టీ పెట్టిన పవన్‌కల్యాణ్, శివాజీ వంటివారు తప్పించి మిగిలిన ఎవరూ ఏపీవైపు చూసేందుకు ఆసక్తి చూపడం లేదు. నంది అవార్డుల్లో పక్షపాతం చూపించారని ఆరోపణలు గుప్పించేవారే తప్పించి రాష్ట్రానికి జరుగుతోన్న అన్యాయం గురించి మాట్లాడే నటులేలేరంటూ ప్రజాసంఘాలు ఎద్దేవా చేస్తున్నాయి.

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11410 14/2- 1/3



NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT
ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

VIVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్ మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లెబోటోమి టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11069 26/2 - 5/3

లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటిజెఇఇ-అడ్వాన్స్ /మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890
11058 16/2-3/3

ఎవరా గవర్నర్ ?

(మొదటిపేజి తరువాయి)

దొరికి నేరం రుజవైతే కనుక... వెంటనే గవర్నర్‌తో రాజీనామా చేయించాలనే నిర్ణయానికి వచ్చారట. దీనిపై అధికారులు ఎవరూ స్పందించడం లేదు. ఏ రాష్ట్రానికి చెందిన గవర్నర్ అన్నది కూడా తెలియడం లేదు. గతంలో కూడా మేఘాలయ గవర్నర్ ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. అప్పుడు కూడా రాజ్‌భవన్ ఉద్యోగులు ఆయనపై ఫిర్యాదు చేశారు. వెంటనే కేంద్రం సీరియస్‌గా తీసుకోవడం, వెంటనే ఆయన్ను రాష్ట్రపతి రీకాల్ చేశారు. మళ్లీ ఇప్పుడు మరో గవర్నర్‌పై అలాంటి అభియోగాలు రావడం సంచలనంగా మారింది. ఒకవేళ ఈ ఆరోపణలు నిజమని తేలితే... ఈ గవర్నర్‌ను కూడా రీకాల్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

ముగిసిన ముచ్చట

(మొదటిపేజి తరువాయి)

దాల్చలేదు. రైల్వే జోన్, ప్రత్యేక హోదా తీసుకురాలేకపోయారు. అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారు. సదస్సుల పేరుతో ఆర్భాటాలు చేసి కోట్లు ఖర్చు పెడుతున్నారు. కనీసం ఒక పరిశ్రమ ఇక్కడ ఏర్పాటు చేయలేదు.

మూడో రోజు సదస్సు ఇలా...

గత మూడురోజులుగా విశాఖలో జరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడుదారుల సదస్సు సోమవారం ముగిసింది. ముగింపు సభకు తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. రెండోరోజు ఆదివారం 6సెషన్స్‌తో ముగిసిన సదస్సు సోమవారం 7వసెషన్‌తో ప్రారంభమైంది. సోమవారం తొలిసెషన్ ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సృష్టికర్త పండిట్ శ్రీశ్రీ రవిశంకర్ సలహాలు, సూచలనలతో ప్రారంభమైంది. మొదటి సెషన్ ఉదయం 10గం.నుంచి 10.45ని. వరకూ జరిగింది. క్రాంతినేషన్ రచయిత ప్రంజల్ శర్మ అడిగిన ప్రశ్నలకు పండిట్ రవిశంకర్, ముఖ్యమంత్రి చంద్రబాబు సమాదానాలిస్తూ సభికుల్ని ఆకర్షించారు. పండిట్ రవిశంకర్ మాట్లాడుతూ యోగా, ధ్యానం,వ్యాయామం, శ్వాసక్రియా వ్యాయామం వంటి వాటివలన ఒత్తిడిని అదిగమించి ఆయురారోగ్యాలతో ప్రతిఒక్కరూ జీవించగలరని సూచించారు. ధనసంపాదన వెనుక అందరూ పరిగెడుతున్నారుకాని సంగీతాన్ని ఆశ్వాదించడం, పెయింటింగ్, సోషల్ సర్వీసెస్‌లో పొందే ఆనందం దనసంపాదనకంటే చాలా గొప్పదన్నారు. ప్రజల ఆలోచనావిదానంలో మార్పురావాలన్నారు. పాజిటివ్‌గా ఆలోచిస్తే సమస్యలు పరిష్కారమయ్యేఅవకాశముంటుందన్నారు. ప్రకృతిఆరాధన, సూర్యరశ్మి, సముద్రపుఒడ్డున ఉదయాన్నే కూర్చుని ధ్యానం చేయడం వంటి మంచి లక్షణాలను ప్రతిఒక్కరూ అలవరుచుకోవాలన్నారు. 1970 దశకంలో అమెరికాకి ట్రంకాల్‌చేసి కాల్ కలవాలంటే రెండురోజులవరకూ ఫోన్ ముందుకూర్చుని నిరీక్షించేవారని, ఇప్పుడు ఇలా నెంబర్‌పై చేయి వెయ్యగానే వెంటనే మాట్లాడుకునేంతగా సాంకేతికత అభివృద్ధి చెందిందన్నారు. లండన్ ప్రభుత్వం ఒంటరితనం జయించడానికి ఒక మినిస్ట్రీ శాఖ ను కేటాయించిందని, జనాభాలో 18శాతం ఒంటరితనంతో బాదపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రతిరోజూ ప్రతిఒక్కరికీ సమస్యలువస్తాయి వాటికి గురూజీ సూచలనమేరకు పరిష్కారాలు దొరుకుతాయన్నారు. జీవితం ఒక ఆటవంటిది. గొప్ప పరిశ్రమ స్థాపించాలంటే అధిక సమస్యలు ఎదుర్కోవాలి. గతంలో తనతో పాటు, తన మంత్రివర్గ సహచరులంతా ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ చేసేవాళ్ళమని గుర్తుచేశారు. సంపన్నులకంటే పేదవారే సుఖమైన, సంతోషకరమైన జీవనాన్ని గడుతున్నారన్నారు. దనవంతులు డబ్బు, వ్యాపారాలంటూ పరిగెడుతూ నిజమైన ఆనందాన్ని కోల్పోతున్నారన్నారు. విలువలతో కూడిన జీవితం చాలా అవసరం. నిజాయితీ, నిబద్దతలతో కూడిన ప్రయాణం లాంగ్‌లివ్ వుంటుందని, అక్రమసంపాదన, విలువలుకోల్పోయి సంపాదించేవారు తాత్కాలికంగా అభివృద్ధిపొందినా శాశ్వతంగా ఓటమి పాలవుతారన్నారు. భారతదేశంలో కుటుంబవ్యవస్థకి అధిక ప్రాధాన్యత వుందని, ఆచార, వ్యవహార, సంప్రదాయాలకు విలువలున్నాయని తెలిపారు. ప్రతిఒక్కరూ తమకోసం రోజులో కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. తాను కూడా హ్యాపీసండే పేరుతో ప్రతి ఆదివారం కుటుంబంతో గడుపుతూ తనకోసం సమయం కేటాయించుకుంటున్నానన్నారు. ఎవ్వరికైనా అధిక ఒత్తిడి అనిపిస్తే ఒక్కసారి గట్టిగా అరిచేయడం చేయాలన్నారు. అంతటితో ఒత్తిడి తొలగిపోతోందని తదనంతరం కొంతసేపు విశ్రాంతి తీసుకుంటే పూర్తి స్థాయిలో ఒత్తిడి ని అదిగమించవచ్చని సూచించారు. ఏపీ భవిష్యత్తులో ఇన్నోవేషన్ వ్యాలీ గా వృద్ధిచెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. తదుపరి 11గం.నుంచి 12.15ని.వరకూ జరిగిన ప్లీనరీలో ఏపీ మౌలికసదుపాయాలు, పెట్టుబడులశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ నేతృత్వంలో కనెక్టవిటీ అండ్ కమ్యూనికేషన్, ఫాస్ట్‌ట్రాకింగ్-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అండ్ ఫైనాన్సింగ్ అంశాలపై సమావేశం నిర్వహించారు. మాజీ సీఐఐ అధ్యక్షుడు ఎస్. గోపాలకృష్ణ నిర్వహణలో జరిగిన మూడవ ప్లీనరీలో స్టార్‌షిప్‌ఎంటర్‌ప్రైజస్, దియూనివర్సిటీ ఆఫ్ స్టార్టప్స్ అంశాల పై మద్యాహ్నం 1.30ని.వరకూ సమావేశం జరిగింది. అనంతరం ముఖ్యఅతిధి గవర్నర్ నరసింహన్ ప్రసంగంతో సభ ముగిసింది. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ తుది సెషన్‌కు అధ్యక్షత వహించగా కేంద్రమంత్రి సురేష్‌ప్రభు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అతిధులుగా వున్నారు. ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి సోల్మాన్ ఆరోఖ్యరాజ్ సభికులకు అభినందనల వీడ్కోలు పలకడంతో సభ ముగిసింది.

చంద్రబాబుకు మంత్రులు, నేతల అభినందనలు..

నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర మంత్రులు, సీనియర్ నేతలు అభినందనలు తెలియజేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో సీఎంను కలిసిన మంత్రులు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, కళా వెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛం అందించారు. రాజకీయగా ఆయన మరింత సుదీర్ఘ ప్రయాణం చేయాలని ఆకాంక్షించారు. అటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, విశాఖ(ఉత్తర) శాసనసభ్యుడు విష్ణు కుమార్ రాజు తదితరులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. సదస్సు ప్రాంగణంలోనే అందుబాటులో ఉన్న మంత్రులతో చంద్రబాబు కాసేపు సమావేశమయ్యారు.

మరో భారీ కుంభకోణం

(మొదటిపేజి తరువాయి)

అక్రమార్గాల్లో కంపెనీ అకౌంట్‌లో మళ్లించారనేది సీబీఐ ప్రధాన ఆరోపణ. అలాగే శింభోలీ సిబ్బందితోపాటు బ్యాంక్ అధికారులు కొందరిపై సైతం కేసు రిజిస్టర్ అయింది. ఈ వార్తలతో శింబోలి షుగర్స్‌షేరు 15 శాతం కుప్పకూలి నష్టాల్లో ట్రేడ్ అవుతోంది. ఢిల్లీ, హపూర్, నోయిడాలలో కంపెనీల డైరెక్టర్ల నివాసాలు, ఫ్యాక్టరీ, కార్పొరేట్ ఆఫీస్, రిజిస్ట్రేషన్ ఆఫీసు సహా ఎనిమిది ప్రాంగణాలలో సోదాలు నిర్వహించామని సిబిఐ అధికార ప్రతినిధి అభిషేక్ దయాల్ వెల్లడించారు. నిందితులపై నేరపూరిత కుట్ర, మోసంఅవినీతి నిరోధక చట్టంకింత కేసు నమోదు చేశామన్నారు. సీబీఐ ఎఫ్ఐఆర్ ప్రకారం, 97.85 కోట్ల రూపాయల నగదును బ్యాంకు ప్రకటించగా, అసలు రుణం రూ.109.08 కోట్లకు చేరింది. మరోవైపు ఈ రుణాన్ని తీర్చేందుకు జనవరి 28, 2015 లో రూ.110కోట్ల మరో కార్పొరేట్ రుణాన్ని మంజూరు చేసిన బ్యాంకు మొత్తం రుణాన్ని రూ.113 కోట్లుగా తేల్చింది. అయితే 2016 నవంబరులో ఎన్‌పీఏగా ప్రకటించింది. కాగా 2017 నవంబరు 17న బ్యాంకు సిబిఐకి ఫిర్యాదు చేయగా, ఫిబ్రవరి 22న మాత్రమే నమోదు చేయడం గమనార్హం.



ఆకలి మంటల కేకలు వినపడవ

కొనసాగుతున్న కాంట్రక్ట్ కార్మికుల ఆందోళన

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఆకలి మంటల కేకలు వినపడవ అంటూ కాంట్రక్ట్ కార్మికులు ప్రభత్వంపై మండిపడ్డారు. సోమవారం జీవీఎంసీ దరి చేస్తున్న రిలేనిరహార దీక్ష ఎడోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఎన్, చంద్రశేఖర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా నిరసన తెలుపు తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. కాంట్రక్ట్ కార్మికులందరికీ క్రమబద్దీకరించడం లేదా విలీనం చేయాలన్నారు. ఉద్యోగ కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వంపై వుందని వెల్లడించారు. ప్రతి నెల 1వ తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మి కులుకు పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయ కులు సంతోష్ కుమార్, పరుశురాం,ప్రవీణ్ కుమార్, ఎస్. చంద్రశేఖర్, పి. మురళీ, ఎ. శ్రీనివాసరావు, ఛైర్మన్ ఎన్ఎన్. మూర్తి, ఇన్‌చార్జి డి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులుకు విశాఖ తరుపున ఆహ్వానిస్తున్నాం

హుదుద్ తుఫాన్‌లో వాతవరణశాఖ సేవలు అభినందనీయం

ఏయూ వీసీ జి. నాగేశ్వరరావు

అట్టహాసంగా ప్రారంభమైన ఆల్ ఇండియా ఐఎండీ స్పోర్ట్ మీట్

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: భారత వాతావరణ శాఖ నిర్వహణలో విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం పోర్టు కళావాణి ఆడిటోరియంలో 14వ ఆల్‌ఇండియా ఐఎండీ స్పోర్ప్ మీట్‌ను ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ కీడ్రాఉత్సవాలను ముందుగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శాఖలో పనిచేస్తున్న అధికారులు కొంతమంది ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులే కావడం ఆనందాయకమన్నారు. 2014లో విశాఖ హుదుదూ తుఫాన్ హెచ్చరికను ముందుగానే ప్రజలకు చేరవేసి ప్రాణనష్టం

జరగకుండా చూసిన వాతవరణశాఖకు అభినందిస్తున్నానని అన్నారు. వారు పంపించిన సంకేతాలతోనే విశాఖ ప్రజలు అప్రమత్తంమయ్యారన్నారు. ఈ క్రీడలకు దేశవ్యాప్తంగా పాల్గొన్న వివిధ రాష్ట్రాల క్రీడాకారులందరికీ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ, తదితరులు


ఆల్‌ద బెస్ట్ చెప్పారు. వాతవరణ శాఖ డైరక్టర్ కె. రామచంద్ర రావు మాట్లాడుతూ గరువారం వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడల్లో 400 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. మొత్తం 9 టీమ్‌లు వచ్చాయని చెప్పారు. క్రికెట్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చెస్, సెటిల్స్, వాలీ బాల్, షూటింగ్ బాల్, తదితర క్రీడలు వున్నాయన్నారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న ఈ క్రీడలు మొట్టమొదటిసారిగా విశాఖ సుందర నగరంలో జరుగుతున్న ఈ క్రీడల్లో ఎంజాయ్ చేయాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంసీ చెన్నై డీడీజీఎం ఎస్.బి. తంపీ, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

డైమాండ్ డెంటల్ ప్రారంబోత్సవంలో ఆరోగ్యశాఖ మంత్రి కామినేని

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ప్రజలకు ఆరోగ్యపరంగా మెరుగైన సేవలందించడమే ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు కూడా మంచి సేవలందించాలని ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ కోరారు.

సోమవారం ద్వారకానగర్ మూడోవలైన్‌లో డైమాండ్ డెంటల్ చికిత్సాలయాన్ని ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఆయనతో పాటు ఎంపీలు హరిబాబు, ముత్తంశెట్టి శ్రీనివాసు, ఎమ్మెల్సీలు పప్పల చలపతిరావు, పీవీఎన్ మాధవ్, స్థానిక ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వాసుపల్లి గణేష్ కుమార్, పల్లా శ్రీనివాసురావు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ రోణంకి రమేష్ హాజరై ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా మంత్రి కామినేని ఎంపీ హరిబాబులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో



వైద్య పరికరాన్ని పరిశీలిస్తున్న మంత్రి కామినెనే, ఎంపీ హరిబాబు

మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రి ప్రజల మన్నలు పొంది విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఎంపీ హరిబాబు మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న విశాఖలో వైద్యఅవసరాలు పెరుగుతున్నాయని, ప్రజలకు కావాల్సిన అన్ని వైద్యసదుపాయాలు ఇక్కడే లభించేవిధంగా ఆసుత్రులు ప్రారంభమవుతున్నాయన్నారు.

మంచి సేవలందిం చాలన్న ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. ఎమ్‌డీఎస్ డాక్టర్ ఈర్లె సంతోష్ కుమార్ మాట్లాడుతూ తమ ఆసుప్రతి ప్రారంభానికి విచ్చేసిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

తమ ఆసుపత్రిలో పేదలకు అందుబాటు ధరలో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, ఇంప్లాంట్స్, కాస్మోటిక్ సర్జరీస్, స్మాల్ డిజైన్, రిమూవబుల్ పళ్ళసెట్లు, ఫిక్సెడ్ పళ్ళ సెట్లు, చిగుళ్ళ సర్జరీస్, క్లిప్ ట్రీట్ మెంట్స్, ట్రామా కేర్ తదితర సేవలందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈర్లె శ్రీరామమూర్తి, సనపల చంద్రమౌళీ, కాశీ విశ్వనాథం, పొట్టి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రక్టర్స్ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం

కాంట్రక్టర్స్ జేఏసీ నాయకులు హెచ్చరిక



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: జీఎస్‌టీ వలన వస్తున్న ఇబ్బందులు తొలగించి తమకు రావాలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీ కాంట్రక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జేఏసీ నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. తాతజీ డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సమస్యలును పరిష్కరించాలని రాష్ట్రంలో వున్న అన్ని కాంట్రక్టర్లు యూనియన్‌లు ఒక్కటిగా ఏర్పడి జేఏసీ ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ముఖ్యంగా కేంద్రం ప్రభుత్వం దేశమంతటా ఒకే పన్ను విధానం జీఎస్‌టీను అమలు చేసిందని అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి జిఎస్‌టీ విధానంపై స్పష్టత లేకపోవడం వలన పేమంట్స్ ఆగిపోయాయని అన్నారు. దీనితో సంబందిత అధికారులు ఒత్తిడి కూడా తమపై ఎక్కువగా వుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మార్చి 7వ తేదీన తమ సమస్యలపై జేఏసీ అమరావతి వెళ్ళనున్నామని, సీఎస్‌ను కలిసి విన్నవించుకుంటామన్నారు. తమ డిమాండ్ల పరిష్కారం చేయని యెడల ఆందోళన బాట చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ ఎన్. మురళీ మోహన్, జీవిఎంసీ కాంట్రక్టర్స్ టి. వీరరెడ్డి, జి. చంద్రమౌళీ, సనపల వరప్రసాద్, పి. సాధురావు, ఎంవీ సత్యన్నారయణ, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులున్నవీ సామాన్యలు కోసమేనా?

సీపీఐ నగర కార్యదర్శి పైడిరాజు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: బ్యాంకులున్నవీ అసలు ప్రజల కోసమా, పెద్దలు కోసమా? అని సీపీఐ నగర కార్యదర్శి ఎం. పైడిరాజు ప్రశ్నంచారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జైల్‌రోడ్డు దరి ఎస్‌బీఐ బ్యాంకు దరి సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖలో సుమారు 720 బ్యాంకులకి సంబంధించి సుమారు వెయ్యికిపైగా ఉన్న ఎటీఎం ల్లో డబ్బులు రాక సామాన్యలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. కనీసం స్వైపింగ్ మిషన్, పాస్ బుక్ ప్రింటింగ్ మిషన్ కానీ ఏవీ పనిచేయని స్థితిలో వున్నాయన్నారు. వస్తున్నది వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రతకు మిషన్‌లు పనిచేయాలంటే ఎసీలు తప్పనిసరి అన్నారు. కానీ అధిక సంఖ్యలో ఏటీఎంలు సెంటర్లల్లో సేవలందించ డంలో కేంద్రప్రభుత్వం పూర్తి విపలమయ్యిందన్నారు. ప్రజలు దాచుకున్న సొమ్ముపై కేంద్రప్రభుత్వం పెట్టిన ఆంక్షలతో పేదవారు కూడా తలలు బాదుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి దానికి పెనాల్టీ పెట్టి దాచుకున్న మినిమం బ్యాలెన్సీ కూడా దోచుకుం టున్నారని మండిపడ్డారు. ప్రజలు దాచుకున్న సొమ్మును కార్పొరేట్ కంపెనీలకు దారదత్తం చేసీ, కోట్లాది రూపాయిలు రుణమాఫీలు చేయడం హాస్యస్పదమ న్నారు. మన దేశ ఆర్థిక పరిస్థితి ప్రమాదకరంగా మారిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఎటీఎంలలో తగిన నగదు నిల్వ వుంచి సామాన్యలకు కనీస సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి జేడీ నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి జె. వీ. ప్రభాకర్ రావు, నాయకులు పైలా ఈశ్వరరావు, జి. రాంబాబు, టి. ఎస్. సుకుమారన్, పి. చంద్రశేఖర్, సిహెచ్. గురుమూర్తి, పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న సీపీఐ నాయకులు

రాష్ట్రాన్ని అందకారంలోకి నెట్టారు

వ్యక్తిగత ప్రయోజనాల కోసమే బీజేపీ, టీడీపీ రాజకీయాలు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వ్యక్తిగత ప్రయోజనాల కోసమే బీజేపీ, టీడీపీలు రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని అందకారంలోకి నెట్టారని లోకసత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆరోపించారు. సోమవారం ఉదయం అక్కయ్యపాలెంలో పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బిజేపి, టిడిపి లు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ వ్యక్తిగత ప్రయోజనాలు చూసుకుంటున్నారని చెప్పారు. వారి వ్యవహార శైలి వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని అన్నారు. దీనికి తోడు ప్రతి పక్ష పార్టీ వైకాపా కూడా ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లో పూర్తిగా విఫలమవ్వడం తో రాష్ట్రం అధోగతిపాలయిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజల మనోభావాల ప్రసక్తి లేకుండా రాజకీయపార్టీలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటం వల్లే రాష్ట్ర అన్ని విధాలుగా తీవ్రంగా నష్ట పోతుందని వెల్లడించారు. విభజన హామీల అమలుకు ముఖ్యమంత్రి క ృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.ఎస్.ఎన్. మూర్తి,పార్టీ నాయకులు వడ్డి హరి గణేష్, పక్కి శంకర్, గౌరీ శంకర్, శిరిపురపు శ్రీనివాసరావు, శిరీషా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీశెట్టి బాబ్జీ

మార్చి 4న లక్ష పెళ్లిళ్లు!

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం మార్చి 4వ తేదీన బాజాభజంత్రీలతో మారుమోగిపోనుంది. ఆ ఒక్కరోజునే దాదాపు ఒక లక్ష పెళ్లిళ్లు ఇక్కడ ఉంటాయని అంచనా. అదే నెల 6, 11 తేదీల్లోనూ అధిక సంఖ్యలో వివాహ మూహూర్తాలు ఉన్నాయి. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోని ఫంక్షన్ హాళ్లు ఎప్పుడో బుక్కయిపోయాయి. ఇప్పుడు కాకుంటే మళ్లీ ఏప్రిల్‌లో శ్రీరామనవమి తర్వాత మంచి రోజులు అందుబాటులోకి వస్తాయి. మూఢం, శూన్యమాసం వంటి నమ్మకాలు గల వారు సహజంగానే సరైన రోజుల కోసం ఎదురు చూస్తుంటారు. గత ఏడాది నవంబరు 23, 26 తేదీల తర్వాత మళ్లీ మంచి రోజులంటూ మార్చినెలలోనే వచ్చాయి. ఇంత వ్యవధి తర్వాత వస్తున్న .. మార్చి నాలుగో తేదీ చాలా బలమైన ముహూర్తమనేది పండితుల ఉవాచ. మార్చి 4, 6, 11 తేదీల్లోని అత్యధిక ముహూర్తాలు మధ్యాహ్నం 12 గంటలకు ముందువే కావటం విశేషం. ఆ మూడు రోజులే ఎందుకంటే.. మార్చి 4వ తేదీ ముహూర్తం ఎందుకు మంచిదంటే.. ఆ రోజు హస్త నక్షత్రం. తిథి తదియ. అటువంటి లగ్నం శుభకరం. మార్చి 6న పంచమి. స్వాతి నక్షత్రం. 11న పూర్వాషాడ నక్షత్రం. మార్చిలో మరికొన్ని మంచిరోజులూ ఉన్నాయి.

ఆఖరి చూపు కోసం

(మొదటిపేజి తరువాయి)

సమయం పడుతుంది. పోలీసులు మరణ ధ్రువపత్రాన్ని జారీ చేయాల్సి ఉంది. శ్రీదేవి పాస్‌పోర్ట్‌ను భారత దౌత్యకార్యాలయం రద్దు చేస్తుంది. ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన కొన్ని ప్రక్రియలు పూర్తి చేస్తారు. భౌతికకాయాన్ని అప్పగించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనుమతి ఇస్తారు. ప్రైవేట్ జెట్‌లో శ్రీదేవి భౌతికకాయాన్ని ముంబయికి తరలించి అక్కడి నుంచి ఆమె స్వగృహానికి చేరుస్తారు.

శ్రీదేవి హోటల్ గది సీజ్!..

నటి శ్రీదేవి మృతదేహం అప్పగింతలో జాప్యం జరుగుతున్న కొద్దీ మరణానికి దారితీసిన పరిస్థితులపై భిన్నకథనాలు వెలువడుతున్నాయి. శ్రీదేవి గుండెపోటు వల్లే మరణించారా లేక మరేదైనా కారణముందా అనే కోణంలో పుట్టుకొస్తున్న కథనాలు కలకలం రేపుతున్నాయి. మరోవైపు జుమేరా ఎమిరేట్స్ టవర్ హోటల్‌లో శ్రీదేవి బస చేసిన గదిని దుబాయ్ పోలీసులు సీజ్ చేశారని, ఆ సూట్ మొత్తాన్నీ 'క్రూషియల్ స్పాట్'గా గుర్తించారన్న వార్తలు సైతం వెలువడ్డాయి. అయితే, సాధారణ ప్రక్రియలో భాగంగానే గదిని సీజ్ చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం.. శ్రీదేవి గుండెపోటు వల్లే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు శ్రీదేవి మృతదేహం ముంబైకి చేరనుంది. దుబాయ్ ప్రభుత్వ శాఖల కఠిన నిబంధనల వల్లే తరలింపులో ఆలస్యం జరుగుతున్నట్లు తెలిసింది. మధ్యాహ్నం రెండు గంటల కల్లా(స్థానిక కాలమానం ప్రకారం) శ్రీదేవి పార్థివదేహాన్ని ఆమె బంధువులకు అప్పగిస్తామని ఇండియన్ ఎంబసీ అధికారులు పేర్కొన్నట్లు 'ఖలీజ్ టైమ్స్' పేర్కొంది. శ్రీదేవి అంతిమయాత్ర కోసం ఇటు ముంబైలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. జుహూలోని శాంతా క్రజ్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

పెట్టుబడులు వస్తాయనడం దగా

ప్రజాసంఘాల నేతలు ఆరోపణ

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని ఆంధ్రా ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు దగా చేస్తున్నారని ప్రజా సంఘాల నేతలు మండిప డ్డారు. పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులుకు వ్యతిరేకంగా వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ప్రజాసంఘాలు సదస్సు సోమవారం మూడోవ రోజు నిర్వహించారు. ఈసందర్భం గా సామాజిక కార్యకర్త విమల మాట్లాడుతూ లక్షా ఇరవై వేల మంది ప్రజల హీరాకుడ్ ప్రాజెక్ట్ వలన నిర్వాసితులైయ్యారని అన్నారు. ఇప్పటి వరకు వారికి న్యాయం జరగలేదని, గిరజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. నాలుగు వందల సంవత్సరాల క్రితం ప్రారంభంమైన వలసలు నేటికి మరింత విస్తరించాయన్నారు. అభివృద్ధి అంటే ప్రజలను ధ్వంసం చేయడమైనా అని ప్రశ్నంచారు. ప్రగతిశీల మహిళా సంఘం లక్ష్మీ మాట్లాడుతూ స్త్రీని



సమావేశంలో మాట్లాడుతున్న పీవోడబ్ల్యు లక్ష్మీ




సదస్సులో పాల్గొన్న ప్రజాసంఘాల నేతలు

కూడా వ్యాపరంగా చేసుకుని ఈ ప్రభుత్వాలు ఆదాయం చేకూర్చాలని ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కెరీరిజం పేరుతో మహిళలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో మోడా పాలనతో సామాన్యలు తీవ్ర ఇబ్బందలు ఎదుర్కోంటున్నారని, జీవనస్థితి మనగడుకు కూడా చాలా కష్టతరంగా మారాయని అన్నారు. నోట్ల రద్దు డిజిటల్ ఇండియాలో కరెన్సీ అందుబాటులో లేదని, ఆన్‌లైన్ ట్రాన్‌సెక్షన్ , ట్రిప్‌కో కరెన్సీని ముందుకు తీసుకొస్తున్నారని ఆగ్రహాం వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలపై సాగిస్తున్న ఈ ప్రభుత్వాల పాలన ఎండగట్టడానికి శాస్త్రీయమైన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా సన్నిశెట్టి రాజశేఖర్, ఐఎఫ్‌టీయూ ఎం. వెంకటేశర్లు, లలితా, చైతన్య మహిళ సంఘం అనిత, కోస్టల్ కారిడార్ నిర్మాణ వ్యతిరేక కమిటీ కన్వీనర్ చలం ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంస్కారం

అది మొదటి ప్రపంచ యుద్ధ సమయం. సైన్యంలో యిద్దరు ప్రాణస్నేహితులు. తూటా తగిలి వారిలో ఒకరు నేలకొరిగితే, ఆ స్థితిలో స్నేహితుడ్ని చూసిన మరో సైనికునికి గుండెను పిండేసినంత బాధ. అప్పుడతను ఓ కందకంలో దాక్కుని ఉంటాడు. ఎటు చూసినా తుపాకీగుండ్ల మోత. ఆ పరిస్థితిలో తన లెఫ్టినెంట్‌ని కలిసి, తన మిత్రుడిని తీసుకురావడానికి అనుమతి తీసుకొని వెళ్తాడు సైనికుడు. "వెళ్లిరా, కాకపోతే ప్రయోజనం ఉండకపోవచ్చు.." అంటాడు లెఫ్టినెంట్. ఎలాగోలా తోటి సైనికుడ్ని చేరుకొని, భుజం మీద మోసుకొని తాను ఉండే కందకం దగ్గరికి తీసుకొస్తాడు. అప్పటికే మరణించిన స్నేహితుడ్ని చూసి, "నేను ముందే చెప్పాను.. ఏమీ ప్రయోజనం ఉండదనీ.. నీకూ బలమైన గాయాలే తగిలాయి.." అని చెబుతాడు లెఫ్టినెంట్. "కానీ నాకు చాలా తృప్తిగా ఉంది. నేను వెళ్లేటప్పటికి నా దోస్త్ బతికే ఉన్నాడండీ.. వాడు నన్ను చూడగానే, "నువ్వొస్తావని తెలుసురా..!" అన్న "ఆ ఒక్క మాట చాలు.. కోటి స్నేహాల పెట్టు.." అన్న ఆ స్నేహితుని హృదయ స్పందనే సంస్కారం. సంస్కారం అంటే ఏమిటీ..? చదువుకుంటే వస్తుందా సంస్కారం..? విజ్ఞానం లేకపోయినా మనుషుల్లో ఆ సంస్కారం ఉంటుందా..? పుట్టుకతోనే ఉంటుందా? సంస్కారానికి కొలబద్ద ఏమైనా ఉందా? సంస్కారం అనేది మన తల్లిదండ్రుల నుంచి వస్తుంది. మనచుట్టూ ఉండే పరిసరాల ప్రభావంతో ఉంటుంది. మన స్నేహితులూ సహచరుల నుంచీ అబ్బుతుంది. మనం నమ్మిన ఆశయాలను బట్టీ, మన అభ్యాసాన్నిబట్టీ ఉంటుంది. విజ్ఞానం నుండీ వస్తుంది. సాధించిన విజయాలూ సాధించవలసిన లక్ష్యాల నుంచీ వస్తుంది. మన తోటివారిని మనుషులుగా పరిగణించడంలో సంస్కారం ఉంటుంది. పరిగణించడమే కాదు. గౌరవించడం. మనతో సరిసమానంగా చూడటం. "ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును. ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును" అని గురజాడ చెబుతారు. గుణగణాలన్నవి తయారుగా ఉండవు. అంచెలంచెలుగా వీటిని మనిషి నిర్మించుకోవాల్సి ఉంటుంది. అందుకని సంస్కరించటం మనతోనే మొదలు పెట్టాలి. ఒక్కోసారి మనకు తెలియకుండానే ఎవరినయినా బాధ పెట్టి ఉండవచ్చు. ఆ విషయం మనకు తెలిసిన వెంటనే మనంతట మనమే 'గతంలో నిన్ను బాధ పెట్టిన విషయాన్ని మరిచిపో మిత్రమా..! తెలియక అలా జరిగింది. నీ మనసు నొప్పించా.. మన్నించు..!' అని చేయి కలిపితే, అప్పుడు నీలోని సంస్కారం ఇనుమడిస్తుంది. మైత్రీబంధం కొత్త చివుళ్లు తొడుగుతుంది. ఆచరించి చెప్పే సంస్కారానికి ఉన్న ప్రభావం ఒట్టి మాటలకుండదు కదా..! చేసిందే చెప్పీ, చెప్పిందే చేసిన వారు మహాత్ములు. మనసున ఒకటీ, చెప్పింది మరొకటీ, చేసేది వేరొకటీ.. కానీ మనుషులుగా పుట్టీ, ఎదిగిన కొద్దీ ఒదిగే ఉన్నతులుగా జీవించాలి. మనం సాధించిన విజయం ఏ ఒక్కరి కృషి వల్లనో కాదని తెలుసుకోవాలి. మనం ప్రయాణించాల్సిన గమ్యం యింకా యింకా సుదూరంలో ఉందని గుర్తించాలి. మనం చూస్తుంటాం. పెద్దవాళ్లను కలవడానికి వెళ్లినపుడు, మనల్ని నిలబెట్టి మాట్లాడుతుంటారు. అది వారి కుర్చీ సంస్కారం. ఓ పెద్దాయన్ని 'సార్..!' అని సంబోధించగానే, అలా పిలవొద్దని చెప్పీ, మనుషుల్లో పెద్దోళ్లూ, చిన్నోళ్లూ అని విడిగా ఉండరు. అందరూ సమానులే.. అని హితబోధ చేసారు. అదీ ఆయన నమ్రతా సంస్కారం. పరిచయస్తులు తారస పడినపుడు, మనం పలకరించినా గుర్తు రానట్టు, ఎరిగినా ఎరగనట్టు మరీ చెప్పించుకుని, అపుడపుడూ తప్పించుకుని మొత్తానికి నిన్ను నువ్వే ప్రత్యేకంగా ప్రతిష్ఠించుకునే నిపుణతకు నిజంగా ప్రణామం చెప్పాలి. ఏదో నాలుగు రాతలతో కరపత్రంగా మిగలడం తప్ప, నిజంగా హృదయంతో కరచాలనం చేయడం ఏనాటికయినా అనుభవంలోకి వస్తుందా..? కానీ, నిజానికి మన సుమ భావాలను ఆత్మీయంగా సుతిమెత్తగా పంచుకోగలిగితే ఆ క్షణాలు 'నిన్న లేని అందమేదో... నిదుర లేచినంత..' ఓ మృదువైన మధురస్మృతి మదిలో తళుకులీనుతూనే ఉంటుంది. కాలమంతే.. కదిలిపోతుంది. కొన్ని క్షణాలు మాత్రం అలా నిలిచిపోతాయెప్పటికీ.. "ఆకాశమా...! నీకెంత అదృష్టమో కదా..! నన్ను చూడు.. ఎంతకాలం నేనిలా కిందనే పడి ఉండాలీ..!?" అని నేలతల్లి నిట్టూర్చిందట. అప్పుడు ఆకాశం "ఎవరుండే చోట వారుండటమే.. మేలు. వృథా ప్రయాసలెందుకు...?!" అని ఓదార్చిందట.. అందుకే ఆకాశం నిండుజాబిల్లి వెలుగులతో మెరిసిపోతూ ఉంటుంది. నేల కూడా బంగారమే.. కానీ ఆ మట్టిలో కూడా విష వాయువులు ఉంటాయి. అటువంటి వాయువులు ఎదిగే మొక్కకు చీడలాంటివి. అందుకని ఎప్పటికప్పుడు ఆ మట్టిని పెళ్లగించి, సంస్కరించాలి. పుష్కలంగా నీరు పెట్టాలి. ఆ వృక్షం సుగంధాన్ని వెదజల్లే ఆస్కారం ఉంటుంది. మనుషులకయినా అంతే. ప్రతి ఒక్కరి జీవితానికి సంస్కారం ఉన్నతమైనది. ప్రాణపదమైంది. తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకునే ఈ సంస్కారం ప్రతి మనిషికీ హుందాతనాన్ని యిస్తుంది. సమాజాలను ఉదాత్తస్థాయిలో ఉన్నత శిఖరాలపై నిలుపుతుంది.

భాగస్వామ్య పెట్టుబడుల కాశీ మజిలీ కథ



రామతీర్థ
9849200385

రీడింగ్ రూమ్

ఒక పత్రిక రాస్తున్నది – రెండువందల డెబ్భై ఎనిమిది ఏం.వో.యు.లు . లక్షా డెబ్భై నాలుగు వేల ఐదు వందల అరవై తొమ్మిది కోట్ల పెట్టుబడులు, వీటి వల్ల రెండు లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల డెబ్భై ఒక్క మందికి ఉపాధి. ఇంకో పత్రిక చూపుతున్నది, ముఖ్యమంత్రిని అభినందించడానికి బెలూన్ల సాయంతో కిందికి దిగుతున్న ఒక విదేశీ యువతిని వీరూ రాస్తూన్నారు పెట్టుబడుల ప్రవాహం అని. ఇదీ విశాఖపట్నంలో జరుగుతున్న పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు విశేషాలు.

"పెట్టుబడుల తో రండి" అంటూ మనం విదేశాలకు వెళ్ళి పిలిచాము. దేశంలో ప్రధానికి, రాష్ట్రాల్లో నాయకులకూ ఇదొక ముఖ్యమైన బాధ్యత. ఇలా సదస్సులు జరిగిన ప్రతిసారీ, లేదా మన పాలక పెద్దలు విదేశాలకు వెళ్ళిన ప్రతిసారీ, మనం ఈ ఏం.వో.యు.ల గురించి వింటూ ఉంటాము. వీటి విలువ ఎప్పుడూ రాబోయే పరిశ్రమల విషయంలో కోట్లాది ధనంతో ఉంటుంది. ఇవి కాగితాల మీద రాసుకుంటారు. కంపెనీ పెద్దలు, పాలించే ప్రభుత్వాలు కలిసి ఫోటోలు దిగుతారు. కంప్యూటర్లలో వీటి డిజిటల్ కాపీలు కూడా దాచుకుంటారు. ఒక అవగాహన పత్రంగా వీటిని భావిస్తే, పెద్దలందరూ కలిసి ఈ పని చేద్దాము, ఈ వ్యాపారము /పరిశ్రమ ప్రారంభిద్దాము అనుకోవడం అన్నమాట.

అయితే, ఈ ఏం.వో.యు.లు అమలులోకి రావడానికి కనీసం ఆరేళ్లు పట్టవచ్చు. ఇలా ప్రతి ఏటా మనం భాగస్వామ్య పెట్టుబడుల సదస్సులు జరుపుతూ, రాబోయే పరిశ్రమల లెక్కలు కోట్లాదిగా చూపుతూ ఉండవచ్చు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే, ఇలా రాసుకున్న ఏం.వో.యు.లు దేశ స్థాయిలో కేవలం ఆరు లేదా ఏడు శాతం మాత్రమ ముందుకు నడిచి, పరిశ్రమల ఏర్పాటు దిశగా పనులు జరుగుతాయి అని చెప్తూ, ఇది దేశ వ్యాప్త గణాంకం కాగా, మన రాష్ట్రంలో మాత్రం మనం ముప్పై అయిదు శాతం ఏం.వో. యు.లు పరిశ్రమల ఏర్పాటుగా ఫలితాలను ఇస్తున్నాయని చెప్తున్నారు కానీ స్పష్టమైన వివరాలు ఏమీ లేవు. ఇలా అంతర్జాతీయ సదస్సులు నిర్వహించు కునేటప్పుడు, గత భాగస్వామ్య సదస్సులో మన ఏం.వో.యు.లు ఏమిటో, అవి ఎంతవరకూ ప్రగతి సాధించాయో కూడా, ఒక మదింపు వేసుకోవడం అవస రం. లేక పోతే, జరిగే సదస్సులు, ఏర్పడే ఏం.వో. యు.లు, వీటి క్రమానుగత ప్రగతి, ఒక పద్ధతిలో అర్థం కావడం కష్టం అవుతుంది.

ఇక ఈ ఏం.వో.యు.లు, పెట్టుబడి ఒక కాశీ మజిలీ కథ. ఏం.వో.యు.లు రాసుకున్నాక ఏమీ చేయకుండా ఉండి పోవడం, ఇరుపక్షాల నుంచీ సాధ్యమే. అంటే అలా ఏం.వో.యు.లు సహజ మరణం పొందవచ్చు. దానికి ఎవరి బాధ్యత లేదు. పత్రికలు ఈ పెట్టుబడి భాగస్వామ్య సదస్సుల కోట్లాదిగా వచ్చి పడిపోయే లెక్కలు రాయడం ప్రతి ఏటా చేస్తూనే ఉన్నాయి. కానీ, ఎన్ని ఏం.వో.యు.లు బతికి ఉన్నాయి, వాటి ప్రగతి ఏమిటి అనే మదింపుకి పత్రికలు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఆ విధంగా ఆలోచిస్తే, గత నాలుగేళ్లుగా పాలనలో ఉన్న ప్రభుత్వాలు, తాము చేస్తుకున్న పారిశ్రామిక ఏం.వో.యు.ల అతీ, గతీ ఏమిటో, ప్రజలకు తెలియచేయాలి. ఆగిపోయినవి ఎందుకు ఆగిపోయాయో, నడుస్తున్నవి ఏ దశలో ఉన్నాయో, ఎన్ని ముగిశాయో, ఎన్ని ఎందుకు నత్త నడక నడుస్తున్నాయో ఇవేవీ, ప్రజలకి తెలీడంలేదు. మనకి పత్రికల్లో, చానెళ్లలో ఊదరగొట్టే సమాచారమల్లా , "కోట్లాదిగా పెట్టుబడులు వచ్చేస్తున్నాయి" అనే. ఇది పదుల ఏళ్లుగా విఉంటూనే ఉన్నాము. అయితే, కొండవీటి చాంతాడు, లేదా, కాశీ మజిలీ కథలో, ఎప్పుడన్నా, పని ఆగి పోవచ్చు.

పని జరగడానికి, పరిశ్రమ ఏర్పడ్డానికి ఎన్ని అవకాశాలు ఉన్నాయో, అంతకన్నా వంద రెట్లు ఈ ఏం.వో.యు.లన్నీ భిన్న దశల్లో ఆగిపోయే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

మధ్యలో ఆగి పోయిన ఏం.వో.యు.లు ఒక్కొక్కటీ ఒక్కో కథ. ఈ దేశపు ప్రజల స్థితిగతులను ప్రభావితం చేసే ఆలస్యం, పని పట్ల అశ్రద్ధ, విపరీతమైన మోసపూరిత ధోరణులు, తమ ప్రయోజనాలకు పెద్ద పీట వేసుకుని, ప్రజల సంపద అయిన భూమి, వనరులు, అన్నీ కూడా తక్కువ ధరకు, ప్రభుత్వ రాయితీలతో పుచ్చుకుని మరీ, పెట్టాల్సిన పరిశ్రమలను గాలికి వదిలేసిన ఉదంతాలు కొల్లలుగా ఉన్నాయని, ఈ పెట్టుబడుల హడావిడికి సం బంధించిన మన రాష్ట్రీయ, జాతీయ అనుభవాలు చెప్తున్నాయి.

ఏం.వో.యు.లు అమలు కావడం దిన దిన గండం వంటిది.

వీటి అమలులో జరిగే ఆలస్యం గురించి, పైగా దేశంలో ఎన్నికలు ఒక ఏడాది వ్యవధిలో ఉండగా, ఈ సదస్సులు జరుపుతున్న ప్రభుత్వానికి, అటు వ్యాపార పారిశ్రామిక వర్గ ప్రతినిధులకు బాగా తెలిసిన సంగతి, ఈ ఏం.వో.యు.లు ఏవీ కూడా, ఒక ఏడాదిలోపల ఎలాగూ సానుకూల పడవు అని. అయినా, ఎన్నికల తరువాత ఏ ప్రభుత్వం వస్తుందో తెలీని దశలో, ఇన్ని ఏం.వో.యు.లు, ఇన్ని లక్షోపలక్షల కోట్లు పెట్టుబడుల డాబు, వచ్చే ఉద్యోగాలు లక్షల్లో అంటూ ప్రచారం చేసినా , ఏదీ కూడా ఈ ఆర్థిక వత్సరంలో సాధ్యం కావు అని ఇక్కడ పాల్గొంటున్న అందరికీ తెలుసు. వారందరికీ ఎన్నో ఏళ్ళు సమయం కావాలి. అమలు చేసేందుకు, ఈ ఏం.వో.యు.లు రాయించుకున్న ప్రభుత్వం అధికారంలో ఉంటుం దో ఉండదో, ఏ ప్రజాస్వామ్యమూ గారంటీ ఇవ్వదు. అయినా ఈ ఆర్భాట ప్రచార సదస్సులు, ఇదిగో పరిశ్రమ, అదిగో అభివృద్ధి, అల్లదిగో ఉపాధి అంటూ రంగుల కలలు చూపిస్తూ ఉంటాయి.




వీటికి సంబంధించిన పరిభాష, ప్రభుత్వాల కన్నా, వ్యాపారవేత్తలకు అనుకూలమైన ధోరణిలో ఉంటుంది. ఏం.వో.యు.లు అంటే పరిశ్రమలు కాదు. పరిశ్రమలు పెడదాము అనే స్థూలమైన ఒప్పందం మాత్రమే. దీనికి ఎన్నో ప్రతిబంధకాలు ఉన్నాయి. ఇవేవీ తెలీని ప్రజలు, ఏం.వో.యు.లు అనగానే పారిశ్రామిక అభివృద్ధి ఇదిగో వచ్చేస్తున్నది అనుకుంటారు. ప్రభుత్వం నుంచి పొందవలసిన ఎన్నో కన్సెషన్లు పొందడమే ముందుగా ఈ పెట్టుబడిదారులకి లక్ష్యం. వీరి నిర్వాకం వల్ల ఏవో పరిశ్రమలు వచ్చి, వాటి వల్ల ఉపాధి పెరిగే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వం మనకి చెప్తుంటుంది. అందు కోసం, ఈ దేశం విలువైన వనరులను తమ వంతు పెట్టుబడిగా, వీరికి దీర్ఘ కాళిక ప్రాతిపదిక పైన అందచేసి, ఒక భాగస్వామ్య ఒప్పందం ప్రకారం పని చేయాలని అనుకున్నా, ఈ

పెట్టుబడుల కాశీ మజిలీ కథలో, ముందు ఏం.అసలు జాబ్స్ కావు. ఇవన్నీ కాంట్రాక్ట్ పనులు. ఇదీ మనకు మన పాలకులు చూపిస్తున్న అభివృద్ధి. ఇప్పుడు చెప్పండి, ఎన్ని భాగస్వామ్య పెట్టుబడి సదస్సులు జరిగితే, ఎంత మంచి ఉద్దేశలు ఇరు పక్షాల ఉంటే, ఈ అభివృద్ధి అనే గుర్రం ఎగురు తుంది?

"ఏమో గుర్రం ఎగరావచ్చు" అన్న దశలోనే , అందాక ప్రజలు, తమ ఖాళీ బతుల్లో మోగుతున్న ఈ డొల్ల హోరు వింటూ బతకాలి. ఏం.వో.యు.ల బెలూన్లు ఎగిరిపోయాక, ఆశలు ఇగిరిపోయాక, ఆకాశం శూన్యం, జీవన భరోసా అవకాశాలు మృగ్యమై , ఒక ఏడాది తరువాత, తమ భవిత ఏమిటో తెలీని ప్రభుత్వాలు చెప్పే సరదా కబుర్లు కేవలం రుణాలు, దారుణాలు మాత్రమే. ఇదే భాగస్వామ్య పెట్టుబడుల కాశీ మజిలీ కథ.

బుద్ధుడు సందేశాలు



"కలలు వదిలి కళ్ళు తెరచి
నిద్ర నుంచి మేలుకో
వృధాగా అటూ ఇటూ తిరగక
సత్యాన్ని తెలుసుకో ఆచరించు ధర్మాన్ని
అందుకో శాశ్వత్వానందాన్ని."

సత్యాన్ని అన్వేషించాలి

అప్పుడు రాజు సిద్ధార్థుని రాజ మందిరానికి తీసుకొని పోయాడు. మంత్రులు, రాజ కుటుంబీకులు అందరూ పూజ్య భావంతో ఆయనకు నమస్కరించి స్వాగతం పలికారు. కాని రాహులుని తల్లి అయిన యశోధర మాత్రం బయటకు రాలేదు. రాజు ఆమె కోసం మనిషిని పంపాడు. ఆమె ఇలా సమాధానమిచ్చింది. "ఏ మాత్రం ప్రేమకైనా నేను అరురాలినైతే సిద్ధార్థుడు తప్పక నన్ను చూడడానికి వస్తాడు." బుద్ధుడు బంధువులను, మిత్రులను అందరినీ పరామర్శించిన తర్వాత, "యశోధర ఎక్కడ" అని అడిగాడు. ఆవిడ రావడానికి విముఖత చూపిందని తెలుసుకొని, ఆయన లేచి, ఆమె కోసం అంతఃపురానికి వెళ్లాడు. సారిపుత్ర, మౌద్గల్యాయలను తన వెంట తీసుకొని వెళ్లాడు. "నేనైతే విముక్తి పొందాను. కాని రాకుమారి యశోధర ఇంకా విముక్తి పొందలేదు. చాలా కాలంగా నన్ను చూడకపోవడం వల్ల బెంగ పెట్టుకొని అమితంగా విచారగ్రస్తురాలయ్యింది. ఆమెలో ఉన్న దుఃఖమంతా వెళ్ల గ్రక్కకపోతే ఆమె హృదయం బ్రద్దలైపోతుంది. అందువలన ఆమె గనుక తథాగతుని స్పర్శిస్తే మీరు అడ్డుపడకండి." అని ఆ శిష్యులకు చెప్పాడు. యశోధర ఏవో పాత గుడ్డలు కట్టుకొని, తన గదిలో కూర్చుని దీనంగా చూస్తున్నది. ఆమె శిరోజాలను కత్తిరించుకొంది. ఇంతలో సిద్ధార్థుడు ఆమెను సమీపించాడు. తల ఎత్తి ఆయనవంక చూసింది. ఆమెలో ప్రేమ పొంగి పొరలింది. ఆవేదనను ఆపుకోలేక, లేచి వెళ్లి ఆయన కాళ్లమీద పడి వెక్కి వెక్కి ఏడవసాగింది. తాను ప్రేమించిన వ్యక్తి ఇప్పుడు సత్య ప్రవక్త అయిన బుద్ధుడని, జగద్గురువని మరచిపోయింది. తర్వాత మామగారైన శుద్ధోదనుడు అక్కడ ఉండటం చూసి సిగ్గు పడింది. నెమ్మదిగా లేచి ఎడంగా వినమ్ర భావంతో కూర్చొన్నది. రాజు ఆమె తరపున క్షమాపణ కోరుతూ ఇలా అన్నాడు. "ఇది తాత్కాలిక ఆవేశం కాదు. గాఢమైన అనురాగం వలన ఆమె ఇలాచేసింది. ఏడేళ్లుగా భర్తకు దూరమైన జీవించినా, భర్త శిరోముండనం ఏయించుకొన్నాడని విన్నప్పుడు ఆమె కూడా అలాగే తలనీలాలను తీసి వేయించుకొంది. ఆయన ఆభరణాలను, పరిమళ ద్రవ్యాలను విసర్జిస్తే తాను కూడా వాటిని వాడటం మానివేసింది.

దిన ఫలాలు

మంగళవారం -27-2-2018

మేషం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. జీవిత భాగస్వామి ద్వారా స్థిరాస్తులను పొందుతారు. షేర్లు, భూ క్రయవిక్రయాల వల్ల లబ్ది కలుగుతుంది.

వృషభం: దూరప్రాంతాల నుంచి విలువైన సమాచారం అందుకుంటారు. సంతానానికి విద్యా, ఉద్యోగాభివృద్ధి ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

మిథునం: మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారం కావడంతో ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు.

కర్కాటకం: చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సన్నిహితులతో కలిసి ఆనందంగా గడుపుతారు. సేవాకార్యక్రమా లలో చురుకుగా పాల్గొంటారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు.

సింహం: ముఖ్యమైన వ్యవహారాలను సకాలంలో పూర్తిచేస్తారు. దూరపు బంధువులను కలుసుకుంటారు. కుటుంబంతో ఆనందంగా గడుపుతారు. సోదరుల నుంచి ధనలాభం

కన్య: మిత్రులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు తగదు. భూవివాదాలు పరిష్కారం కావడంతో నూతన ఒప్పందాలను కుదుర్చుకుంటారు.

తుల: ప్రయాణాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. కీలక వ్యవహారాల్లో తొందరపాటు నిర్ణయాలు తగదు. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

వృశ్చికం: భూ వివాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థికంగా లబ్ది పొందుతారు. సోదరుల నుంచి శుభవార్తలు అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

ధనస్సు: వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మొండిబాకీలు వసూలు అవుతాయి. విలువైన వస్తువులను సేకరిస్తారు. ఆర్థికపరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

మకరం: బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా ఉండాలి. భావోద్వేగాలను అదుపులో ఉంచు కోవడం ఉత్తమం. నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

కుంభం: చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. దూర ప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థికలావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

మీనం: మిత్రుల నుంచి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పెట్టుబడులకు అనుకూలం.

ఆరోగ్యం

మోకాళ్ల నొప్పులకు చింత గింజలు



చింతపండును తీసేటప్పుడు వాటి నుంచి చింత గింజలు రావడం సహజమే. అయితే ఎవరైనా అలా వచ్చే చింత గింజలను పారేస్తారు. కానీ నిజానికి ఇప్పుడు మేం చెప్పబోయేది తెలిస్తే మాత్రం ఇకపై మీరు చింత గింజలను ఇంకోసారి అస్సలు పారేయరు. అవును, మీరు విన్నది నిజమే. ఎందుకంటే వాటిలో ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు దాగి ఉన్నాయి. మరి అవేమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! కొన్ని చింత గింజలను సేకరించి వాటిని బాగా వేయించాలి. అనంతరం 2 రోజుల పాటు వాటిని నీటిలో నానబెట్టాలి. రోజుకు రెండు సార్లు నీటిని మార్చాలి. 2 రోజుల తరువాత చింత గింజలను తీసి వాటి పొట్టును వేరు చేయాలి. అనంతరం వచ్చే విత్తనాలను చిన్న చిన్న ముక్కలుగా చేసి నీడలో ఎండబెట్టాలి. అలా ఎండిన ముక్కలను తీసుకుని మిక్సీలో వేసి పొడిగా పట్టాలి. ఆ పొడిని జార్‌లో నిల్వ చేసుకోవాలి. దీన్ని అర టీస్పూన్ మోతాదులో తీసుకుని రోజుకు రెండు సార్లు నీటితో లేదా పాలతో నెయ్యి లేదా చక్కెరను కలిపి తీసుకోవాలి. పైన చెప్పిన విధంగా చేయడం వల్ల మోకాళ్ల నొప్పుల నుంచి వెంటనే ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు 3-4 వారాల్లో సమస్య పూర్తిగా తగ్గుముఖం పడుతుంది. ఎందుకంటే చింత గింజల్లో ఉండే పలు ఔషధ పదార్థాలు ఎముకలకు బలాన్నిస్తాయి. అదేవిధంగా కీళ్లలో అరిగిపోయిన గుజ్జును మళ్లీ ఉత్పత్తి చేస్తాయి. దీంతో కీళ్ల నొప్పుల నుంచి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది. అయితే పైన చెప్పిన మిశ్రమం కేవలం కీళ్ల నొప్పులే కాదు డయేరియా, చర్మంపై దురదలు, దంత సంబంధ సమస్యలు, అజీర్ణం, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండడం, దగ్గు, గొంతు ఇన్‌ఫెక్షన్లు, డయాబెటిస్, గుండె సంబంధ వ్యాధులకు చక్కని ఔషధంగా కూడా ఉపయోగపడుతుంది. అదేవిధంగా ఎముకలు విరిగితే ఆ ప్రదేశంపై రోజూ చింతగింజల పొడిని పేస్ట్‌లా చేసి అప్లై చేస్తే దాంతో ఎముకలు త్వరగా అతుక్కుంటాయి.

చరిత్రలో ఫిబ్రవరి 27



1803 : ముంబాయి నగరంలో ఘోరమైన అగ్ని ప్రమాదం జరిగింది.

1931 : భారతీయ స్వాతంత్ర్యోద్యమకారుడు చంద్రశేఖర్ అజాద్ మరణం (జ.1906).

1932 : ఆంగ్లో-అమెరికన్ నటి ఎలిజబెత్ టేలర్ జననం (మ.2011).

1932 : సుప్రసిద్ధ కవి, ఆర్థిక, వైద్య శాస్త్ర నిపుణుడు, బహుభాషావేత్త వేగె నాగేశ్వరరావు జననం (మ.1997).

1956 : లోక్‌సభ మొదటి స్పీకరు జి.వి.మావలాంకర్ మరణం (జ.1888).

1972 : తెలుగు సినిమా హాస్యనటుడు శివాజీ రాజా జననం.

2002 : అహమ్మదాబాదు వెళుతున్న సబర్మతి ఎక్స్‌ప్రెస్ ఎస్-6 బోగిలో పెట్రోలు పోసి దహనం చేయడం వల్ల అయోధ్య నుంచి వస్తున్న59 మంది విశ్వహిందూ పరిషత్తు కరసేవకులు మరణించారు.

2005 : ప్రముఖ తెలుగు సినిమా సంగీత దర్శకుడు పుహళేంది మరణం. చంద్రశేఖర్ సీతారాం తివారీ (చంద్రశేఖర్ ఆజాద్) (జూలై 23, 1906 ఫిబ్రవరి 27, 1931) భారతీయ ఉద్యమకారుడు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా మరియు అష్ఫాకుల్లా ఖాన్ ల సహచరుడు. దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో ఒకడు. మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో పండిత్ సీతారాం తివారికి, అగరాణీదేవికి చంద్రశేఖర ఆజాద్ జన్మించారు. తమ కొడుకును సంస్కృతంలో పెద్ద పండితుణ్ణి చేయడానికి కాసిలో చదివించాలను పట్టుదల వుండేది. కాని ఆ పిల్లవాడికి చదువు పూర్తిగా అబ్బలేదు. చదువుకోడానికి తల్లి తండ్రులు చేసిన ఒత్తిడిని భరించ లేక తన పదమూడవ ఏట ఇల్లొదిలి ముంబయి పారి పోయాడు. ముంబయిలో ఒక మురికి వాడలో నివసించాడు. బ్రతకడానికి కూలి పనిచేశాడు. అనేక కష్టాలు పడ్డాడు. అయినా ఇంటికి వెళ్ళాలనిపించ లేదు. ఇంతటి కష్టాల కన్నా సంస్కృతం చదవడమే మేలనిపించింది. రెండేళ్ళ ఆ మురికి వాడలో నికృష్టమైన జీవనం తర్వాత 1921 లో వారణాసికి వెళ్ళిపోయి అకడ సంస్కృత పాఠశాలలో చేరిపోయాడు. అదే సమయంలో భారత స్వాతంత్ర్యం కొరకు మహాత్మా గాంధీ చేస్తున్న సహాయ నిరాకరణోద్యమంతో దేశం యావత్తు అట్టుడికినట్టున్నది. అప్పుడే చంద్ర శేఖర్ తాను కూడా భారత స్వాతంత్ర్యం కొరకు ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడతని వయస్సు పదిహేనేళ్ళు మాత్రమే.

శ్రీవేంకటేశ్వర వైభవము

నిత్యోత్సవము

ఏకాంతముగా శాత్తుమొర జరుగును. కల్యాణద్యుత్సవములు అంతట శ్రీమలయప్ప స్వామివారు పట్ట మహిషులగు శ్రీభూదేవులతో కల్యాణాద్యుత్సవ నిర్వహణార్థమై మహారాజమర్యాదలతో రంగమండపమునకు వేంచేయుదురు. అచ్చట శ్రీవారికి కల్యాణా ద్యుత్సవములు, జరుపబడును.

శ్రీస్వామివారికి ప్రాత:కాలారాధనము పూర్తి అయినపిమ్మట ఉత్సవమూర్తులగు శ్రీ మలయప్పస్వామివారు తమపట్టమహిషులగు శ్రీ భూదేవులతో సువర్ణద్వారమునకు ముందుగల ఆస్థానమండపమందు సర్వభూపాల వాహనములో వేంచేయుదురు. శ్రీ సేనాధి పతివారు వేరొక పీఠమునందు దక్షిణాభిముఖముగా వేంచేయుదురు. శ్రీవార్లకు విశేష రత్నమయములగు తిరువాభరణములతో విశేషకౌశేయదుకూలములతో బహు పరిమళ యుతములగు మనోహరములైన పుష్పమాలికలతో అలంకారము సమర్పించెందరు.

తరువాత శ్రీస్వామివార్ల సన్నిధానమున మాధ్యాహ్నికారాధనము ప్రారంభమై నివేదమునకు నిత్య ప్రసాదములు, విశేష ప్రసాదములు, ఆస్థన ప్రసాదములు సిద్ధపరచి పణ్యారపాత్రములను పరిచారకులు శిరస్సు యందుంచుకుని, శ్వేతచ్ఛత్రాది మర్యాదలతో మంగళవాద్యములతో శ్రీ జియ్యంగార్లు ఆచార్యపురుషులు ఉద్యోగస్థులు ఆలయ ప్రదక్షిణముగా శ్రీస్వామివారి సన్నిధానమును శ్రీమలయప్ప స్వామివారి సన్నిధికి చేర్చెదరు. వెంటనే శ్రీవార్లకు నివేదనము జరుగును.

తరువాత శ్రీవార్లకు నూతనవస్త్రములు రజతపాత్రము నందుంచినవి శ్రీ జియ్యంగారు శిరస్సునందుంచుకుని శ్వేతచ్ఛత్రాది మర్యాదలతో మంగళవాద్యములతో ఆలయ ప్రదక్షిణముగా శ్రీస్వామివారి సన్నిధానమునకు వచ్చి సమర్పించెదరు. అర్చకులు ఆ నూతన వస్త్రములను శ్రీవారికి ధరింపచేసెదరు. పిమ్మట శ్రీవారికి హారతిజరిగి గోష్టికి తీర్థవినియోగము జరుగును.

తరువాత శ్రీవార్లకు నూతనవస్త్రములు రజతపాత్రము నందుంచినవి శ్రీ జియ్యంగారు శిరస్సునందుంచుకుని శ్వేతచ్ఛత్రాది మర్యాదలతో




మంగళవాద్యములతో ఆలయ ప్రదక్షిణముగా శ్రీస్వామివారి సన్నిధానమునకు వచ్చి సమర్పించెదరు. అర్చకులు ఆ నూతన వస్త్రములను శ్రీవారికి ధరింపచేసెదరు. పిమ్మట శ్రీవారికి హారతిజరిగి గోష్టికి తీర్థవినియోగము జరుగును. మిగిలిన రెండువస్త్రములు గల రజిత పాత్రమును శ్రీజియ్యంగారు శిరస్సునందుంచుకుని శ్రీమలయప్పస్వామి వారి సన్నిధికివచ్చి సమర్పించెందరు. ఆ వస్త్రములను అర్చకులు శ్రీమలయప్పస్వామివారికి శ్రీ సేనాధిపతివారికి సమర్పించెదరు. పిమ్మట అర్చకులకు మర్యాదజరిగి శ్రీవారికి అక్షతారోపణము జరుగును. వెంటనే సిద్ధాంతిగారు నూతన పంచాంగమును వివరించెదరు. సిద్ధాన్తిగారికి మర్యాదజరుగును. తరువాత శ్రీస్వామివారికి కొలువు, మాత్రాదానము (తాంబూలదక్షిణాతిల ఫలాదియుతతండుల దానం) జరుగును. వెంటనే శ్రీవారికి హారతులు జరిగి శ్రీజియ్యంగారు వారికి సర్కారు వారికి మర్యాదలు జరిగి స్థానబహుమాన పూర్వకముగా ప్రసాదములు పణ్యారములు గోష్టికి వినియోగము చేయబడును.

దేవాదిదేవుడై శేషపర్వతమునందు అర్చావతారమున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి చాంద్ర సంవత్సర ప్రారంభము మొదలుకొని నలుబది దినములు నిత్యోత్సవములు జరుగును. ప్రతిదినము సాయంకాలము శ్రీమలయప్ప స్వామివారు (ఉత్సవ మూర్తులు) బంగారు తిరుచ్చియందు వేంచేసెదరు. రత్నాభరణముల చేతను, పట్టువస్త్రములచేతను, పుష్పమాలికలచేతను శ్రీవారికి అలంకారము జరిగి తిరువీధుల ఉత్సవమును సమస్త పరివారములతో, మంగలవాద్యములతో వేదపారాయణముతో పూర్తి యొనరించుకుని క్రమముగా శ్రీభాష్యకారులవారి సన్నిధి ముఖమండపమునకు వేంచేయుదురు. అచ్చట శ్రీవారికి ఆరాధనము జరిగి తళియులు ఆరగింపు అయి హారతి జరుగును. పిమ్మట శ్రీవారికి సమర్పింపబడియున్న తోమాలలను తీసి అర్చకులు శ్రీ భాష్యకారులవారికి సమర్పించి శేష హారతి మొదలగు మర్యాదలను జరిపెదరు. పిమ్మట ప్రసాదముతో అర్చకులకు శ్రీ భాష్యకారులవారికి మర్యాదలు జరిగి స్థానబహుమాన పూర్వకముగా గోష్టికి ప్రసాద వినియోగము జరుగును. తరువాత శ్రీవారు సన్నిధికి వేంచేయుదురు. (ఈ నిత్యోత్సవములో రెండవది నము మొదలు చివరివరకు శ్రీవారు మాత్రమే తిరుచ్చిలో తిరువీధుల ఉత్సవమునకు వేంచేయుదురు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
మంగళవారం 27-2-2018

27న రౌండ్ టేబుల్ సమావేశం

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పది గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఎదురుగా గల కార్మిక కర్షక నిలయం నందు రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సమితి ప్రతినిధులు ఎ.బాలకృష్ణ, మళ్ల సత్యనారాయణ, వైఎస్ భద్రం, కె. సురేష్‌బాబులు తెలిపారు. సమావేశానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛందసంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరుకావాలని వీరు కోరారు.



నీరు లేక వృథాగా ఉన్న దోబీఖానా

నీటి కోసం గోతులను తవ్వుతున్న దృశ్యం

పడకేసిన దోబీఖానా

బోరు పాడై సంవత్సరం గడిచినా బట్టలు ఉతకడానికి నీరు లేక అష్టకష్టాలు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులోను రజక కులస్థులు తమ కుల వృత్తిపైనే ఆధారపడి బతికేవారే ఎక్కువ. ఎలమంచిలి మున్సిపాల్టీగా అవతారమెత్తినా వీరి రాతలు మారలేదు. వీరు బట్టలు ఉతకాలంటే సుదూర ప్రాంతంలో గల నీటి వనరులు ఉన్న గెడ్డలు, చెరువులపైన ఆధారపడి బతకాల్సిందే. పూర్వం వీరు బతుకు ఎట్టా ఉందో ఇప్పుడు అదే పరిస్థితిలో ఉంది. పట్టణాలకు వెళితే కూడలి ప్రదేశాల్లో దోబీఖానాకు స్థలం ఏర్పాటు చేసి నీటి సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఇంకా ఎలమంచిలి మున్సిపాల్టీలో ఆ భాగ్యానికి నోచుకోలేదు. ఇక్కడి రజకులు ఎలమంచిలికి రెండు కిలోమీటర్ల దూరంలో గల కొత్తపాలెం, మాలగెడ్డ, పెంజెరువులలో నీటివనరులు ఉన్న న్నాళ్లు ఉపయోగించి వేసవివస్తే ఆ కాస్త నీరు ఎండిపోవడంతో కుటుంబీకులు అంతా నీటికోసం సెలగలు తీసి వాటిపై ఆధారపడతారు.

మాలగెడ్డ సమీపంలో పది సంవత్స రాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో దోబీఖానా కట్టిన కొన్నాళ్లకే మోటారు పాడైపోవడంతో అధికారులు గాని, పాలకులు గాని దానివైపు చూసిన పాపం లేదు. ఇకపోతే గ్రామీణ ప్రాంతంలో నివసించే రజకుల పరిస్థితి అదే పరిస్థితి. వేసవిలో నీటి వనరులు లేక గ్రామంలో గల బట్టలు ఉతకడం తగ్గించి ఎలమంచిలి పట్టణంలో ఇస్త్రీ బల్లలు నడుపుతూ కొంతమంది జీవనం పొందుతున్నారు. కొంతమంది కుల వృత్తిని వదులుకొని కంపెనీలకు, రైతు పనులకు వెళ్తున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా కుల వృత్తులను ప్రోత్సహిస్తామని డబ్బా కొట్టడం తప్ప ఆ కుల వృత్తుల వారికి ప్రోత్సాహం అందించడంలో విఫలమవుతున్నాయని చెప్పాలి మరి. దీనికి నిదర్శనం పూర్వం గ్రామాల్లో గల కులవృత్తులు వారు మంగళి, కంసాలి, చాకలి, నేదర, సామిలు, కొమ్మరి, యాత, తదితర కులవృత్తులు వారంతా ప్రోత్సాహం లేక తమ వృత్తులను వదిలి పట్టణాలలో ఉపాధి కోసం పోవుటచే ఈ రోజు రైతాంగానికి అవసరమైన వృత్తి పనివారు లేక వ్యవసాయం యాంత్రీకరణ పై ఆధారపడటంతో ఖర్చు ఎక్కువ. ఆదాయం తక్కువతో రైతే రాజు అనే రైతన్న కూలీగా మారుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు కులవృత్తులను ప్రోత్సహించి వారి మనుగడలు కాపాడాలని ప్రజల కోరుతున్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చి తీరాల్సిందే

మాజీ మంత్రి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పి.బాలరాజు



మాట్లాడుతున్న మాజీ మంత్రి బాలరాజు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇచ్చి తీరాల్సిందేనని మాజీ మంత్రి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పసుపులేటి బాలరాజు అన్నారు. సోమవారం ఉదయం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద అనకాపల్లి నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రత్యేక హెూదా నిరసన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట మార్చడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీకి మిత్రపక్షంగా ఉన్న చంద్రబాబు ప్రభుత్వం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ప్రత్యేక హెూదా సాధించడంలో విఫలం చెందిందని ఆయన ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా వస్తే పరిశ్రమలకు రాయితీలు వస్తాయని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రత్యేక హెూదాకు, ప్రత్యేక ప్యాకేజీకు చాలా తేడాలున్నాయని ప్రత్యేక ప్యాకేజీకి చంద్రబాబు ఒప్పుకోవడం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు చేసిన అన్యాయమని ఆయన అన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజిని కేటాయించాల్సిన అవసరం ఉందని ఇప్పటికీ కూడా ఆ విషయం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీకి మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటిని నెరవేర్చే వరకు కాంగ్రెస్‌పార్టీ తరపున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, కేంద్రంలో బీజేపీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని బాలరాజు విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్‌వర్మ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో అధికారం చేపట్టడం ఖాయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇస్తామని సతీష్‌వర్మ అన్నారు. సభకు అధ్యక్షత వహించిన అనకాపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఐఆర్ గంగాధర్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ ఆదేశాల మేరకు ప్రత్యేక హెూదా సాధనకై అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇచ్చే వరకు ఆయన నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గంగాధర్ అన్నారు. సీపీఎం నాయకులు ఎ. బాలకృష్ణ మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోడిగా ఈ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రత్యేక హెూదా హామీని మరిచి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేశారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పార్టీలు జెండాలను పక్కనపెట్టి ప్రత్యేక హెూదా సాధనకై ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. మూడు రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం యొక్క సొమ్మును కోట్లాది రూపాయలను ఖర్చు చేసి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నానని చెబుతున్నారని, విశాఖ జిల్లాలో సహకార రంగంలో నడుస్తున్న షుగర్‌ఫ్యాక్టరీలు మూతపడుతుంటే వీటిని ఆధునీకరించి ఉద్యోగులను ఆదుకోవాల్సిన పని చేయడం లేదని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారం చేపట్టాక తుమ్మపాల వీవీ రమణ షుగర్ ఫ్యాక్టరీ మూతపడటంతో ఫ్యాక్టరీపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు రోడ్డున పడ్డారని ఈ విషయం చంద్రబాబుకు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ఆంధ్రుల హక్కు ప్రత్యేక హెూదాని ఇచ్చే వరకు పోరాటం ఆగేది లేదని బాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కె.ఎస్.ఎ. రామయ్యనాయుడు, కూండ్రం అప్పారావు, తనకాల అనంతరావు, చిక్కాల శ్రీనివాసరావు, బొడ్డు శ్రీనివాసరావు, వెలుగుల బాబురావు, కోరుబిల్లి హరి, తుట్టా రమణ, డీవీ కృష్ణారావు, పెంటకోట సోంబాబు, గెంజి సత్యారావు, ప్రజారాజకీయవేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు, బొట్టా చిన్నియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 67 వార్డు గవరవీధి, సునర్లకాలనీ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణపనులకు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం జరిగింది. జీవీఎంసీ నిధులతో గవరవీధిలో రోడ్ల నిర్మాణానికి 130 మీటర్లుకు రూ 9 లక్షలు, సునర్లకాలనీలో 200 మీటర్లు రూ "20 లక్షలతో ఏఈ అర్చన చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేసారు. ఈ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు నమ్మి శ్రీను, నగర తెలుగు యువత కార్యదర్శి యలమంచిలి ప్రసాద్, మద్దాల సూర్యనారాయణ, శరగడం మహాలక్ష్మి నాయుడు, శరగడం నరసింగరావు, దొడ్డి సూరిబాబు, సునర్ల కాలనీ అధ్యక్షుడు ఐ.నాగేంద్రకుమార్, రాజు, దొడ్డి కనకరాజు, దొడ్డి జగన్, సదరం సూకరాజు, కాండ్రేగుల నాగమ్మ, మహిళలు సిబ్బంది పాల్గొన్నారు.

42 కేజీల గంజాయి స్వాధీనం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
కంచరపాలెం పరిధి జ్ఞానాపురం రేల్వే స్టేషన్ సమీపంలో విశాఖ నుండి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న 42 కేజీల గంజాయిని టాస్క్‌ఫోర్స్, కంచరపాలెం పోలీసు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈమేరకు కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. శనివారం అనుమానస్పద స్థితిలో రేల్వే స్టేషన్ సమీపంలో సంచరిస్తున్న నలుగురు వ్యక్తుల గురించి కంచరపాలెం పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వారివద్ద ఉన్న బ్యాంగ్‌లను తనిఖీ చేశారు. అందులో ఒక బ్యాగులో 12 కేజీల గంజాయి గుర్తించారు. మరో బ్యాగులో 30 కేజీల గంజాయిని లభించింది. దీంతో నలుగురు ముద్దాయిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అందులో మహారాష్ట్రకు చెందిన అబ్దుల్ అజీజ్ (23), అబ్దుల్ శామీర్ (25) కేరళ రాష్ట్రంకు చెందిన రఫీక్, పుష్ప అనే వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రభుత్వం నిర్దేశించిన చట్టాలు, ఉత్తర్వులు ఎవరూ దాటకుండా సమాజంలో గౌరవప్రదంగా ఉండాలని సీనియర్ ఫాస్టర్, రెవరెండ్ పురుషోత్తం అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్‌పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు గొందు శీతారాం నేతృత్వంలో "బాల్య వివాహాలు వాటి అనర్థాలు, చట్టాలు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అత్యున్నత న్యాయ స్థానాలు, ప్రభుత్వాలు బాలల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే చట్టాలు, ప్రభుత్వ ఆదేశాలు, తీర్పులు వెలువరిస్తాయన్నారు. బాల్యవివాహాలు చేసి వారి జీవితాలను అగమ్యగోచరంగా మార్చవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మతపెద్దలు సిస్టర్స్, ఎలిజబెత్, రూతమ్మ, పద్మావతి, కొమ్మురు సూర్యనారాయణ(సాల్మన్) జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి ఎల్ మనోహర్, సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి శకుంతల, ప్రధాన కార్యదర్శి జివి కుమార్, సభ్యులు కె ఎల్లయ్య, బిఎల్ రెడ్డి పాల్గొన్నారు.

25 ఏళ్లు పూర్తిచేసుకున్న భాష్యం విద్యాసంస్థలు



మాట్లాడుతున్న శేషగిరిరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
1993లో భాష్యం విద్యా సంస్థలను 128 విద్యార్థులతో ఎనిమిది మంది ఉపాధ్యాయులతో ప్రారంభించడం జరిగిందని భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరిరావు అన్నారు. సోమవారం ఉదయం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థలు ప్రారంభమై ఇప్పటికి 25ఏళ్లు గడిచిందని తెలిపారు. 128 మంది విద్యార్థులతో ప్రారంభమైన భాష్యం విద్యా సంస్థ అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం లక్షా 20వేల మంది విద్యార్థులు, 18వేల మంది సిబ్బందితో దిగ్విజయంగా భాష్యం రామకృష్ణ నేతృత్వంలో నడుస్తుందన్నారు. సీబీఎస్‌సీ, స్టేట్ స్కూలు, కాలేజీలు, బ్లూమ్స్, ఇంటర్నేషనల్ స్కూళ్లు భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. అనకాపల్లిలో 2007వ సంవత్సరంలో భాష్యం స్కూలు 200 మంది విద్యార్థులతో, 16మంది సిబ్బందితో ప్రారంభించామన్నారు. ఇప్పుడు ఆ సంఖ్య 1850 మంది విద్యార్థులు 150 మంది సిబ్బందితో పాఠశాల నడుస్తుందన్నారు. 25ఏళ్లు పాటు భాష్యం విద్యా సంస్థలకు సహకరించిన అధికారులకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు భాష్యం విద్యా సంస్థల రామకృష్ణ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

28న సైన్సు ఫేర్...
ఈ నెల 28న డాక్టర్ సర్ సీవీ రామన్ జయంతి పురస్కరించుకొని భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో సైన్సు ఫేర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ శేషగిరిరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్లు విష్ణుమూర్తి, సత్యవతులు హాజరవుతారని తెలిపారు.


ఇంటర్ పరీక్షలకు ఆరు కేంద్రాలు



భద్రపరుస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఈ నెల 28 నుంచి జరిగే ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు అనకాపల్లి పట్టణంలో ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కస్టోడియం, పరీక్షా కేంద్రాల ఇన్‌ఛార్జి ప్రభాకరరావు తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక పట్టణ పోలీసుస్టేషన్‌లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ప్రశ్నాపత్రాలను భద్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో సంయుక్త, ఏఎంఏఎల్ కళాశాల, గవరపాలెం మహిళా కళాశాల, సర్వేపల్లి జూనియర్ కళాశాల, నారాయణ కళాశాల, చైతన్య కళాశాలల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి ఎనిమిదివేల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. పట్టణ ఎస్ఐ ముదిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాలను పట్టణ పోలీసుస్టేషన్‌లో భద్రపరిచారు. పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె.మురళీరావు ఆధ్వర్యంలో ఆరు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లుగా ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

కమనీయంగా వేంకటేశ్వరుని కల్యాణ వేడుకలు




కల్యాణం జరుగుతున్న దృశ్యం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
పట్టణంలోని విజయరామరాజుపేటలో ప్రతి ఏటా పాల్గొణ శుద్ధ ఏకాదశినాడు జరిగే వేంకటేశ్వరుని కల్యాణ మహోత్సవం సోమవారం ఉదయం కన్నుల పండుగగా జరిగింది. కల్యాణ మండపం నందు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని ఆశీనులను చేసి, పూజా కార్యక్రమాలను నిర్వహించి కల్యాణాన్ని జరిపించారు. ఈ వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ప్రధాన అర్చకులు కొక్కిరపూడి సూర్యనారాయణమూర్తిశాస్త్రి ఈ కార్యకమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు, పుర ప్రజలకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం స్వామివారిని పల్లకిలో పురవీధుల్లో ఊరేగించారు. సిల్క్‌భవాని ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, పలు సామాజిక వర్గ సభ్యులు, అధికసంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

సైన్సు ఎక్స్‌పోలతో విద్యార్థులకు అవగాహన

ఆర్డీవో సూర్యకళ



మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యకళ

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని ఆదినారాయణ ఎయిడెడ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలులో సోమవారం సైన్సు ఎక్స్‌పో 2018ను ఆర్డీవో ఎంవీ సూర్యకళ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో దోహదపడి ఈ విధమైన ప్రదర్శనలు విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా సోమవారం, మంగళవారాల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సుమారుగా 300 మంది విద్యార్థులు పాల్గొని తయారు చేసిన ప్రాజెక్టులు ఆమె పరిశీలించారు. దీనిలో ప్రధానంగా గణితం శాస్త్రంలో సులభంగా చేసే వాటిపై, ఫిజికల్ సైన్సు, బయోలజీకి సంబంధించిన ప్రాజెక్టు అందరినీ ఆకట్టుకునే విధంగా విద్యార్థులు ప్రదర్శించారు. దీనిలో ప్రధానంగా సోలార్ సిస్టమ్, రివర్ అలైనమెంట్, వాక్యూమ్ క్లీనర్ తదితర ప్రాజెక్టులను ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సీనియర్ నేషనల్ ఖో-ఖో ప్లేయర్ ఎంపికైన భావనను ఆర్డీవో సూర్యకళ అభినందించారు. కార్యక్రమంలో హైస్కూలు కమిటీ ప్రెసిడెంట్ ఏఆర్ఎల్ నర్సింగరావు, కరస్పాండెంట్ గ్రంధి సత్య సురేష్, ప్రిన్సిపాల్ గంగుపాం నాగేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇతర స్కూలు విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించవచ్చునని తెలిపారు.



ప్రదర్శన పరిశీలిస్తున్న ఆర్డీవో సూర్యకళ

గౌరీ కల్యాణ మండపం ప్రారంభం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
సింహాచలంలోఉన్న శ్రీ గౌరీ కల్యాణ మండపం ప్రారంభోత్సవం (ఏసీ) సోమవారం కేంద్ర గౌరి (గవర) సేవాసంఘం అధ్యక్షుడు మళ్ల గౌరీ శంకర్ అధ్యక్షతన అట్టహాసముగా ప్రారంభం అయింది. ఈ కల్యాణ మండప ప్రారంభోత్సవానికి పశ్చిమ నియోజక వర్గం శాసనసభ్యులు పి గణబాబు, మాజీ ఎమ్మెల్యే మళ్ల.విజయప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమును ప్రారంభించారు. ఇటీవల బీఆర్‌టీస్ రోడ్డు నిర్మాణాల్లో భాగంగా కల్యాణ మండపం కొంత భాగం పోవడంతో మరలా కల్యాణ మండపాన్ని అధునాతన వసతులతో నిర్మాణం చేశారు. ఈ కల్యాణ మండపాన్ని నూతన హంగులతో ఏసీ సౌకర్యంతో లిఫ్ట్ సౌకర్యం కల్పించామని సంఘ అధ్యక్షుడు అన్నారు. వివాహాది శుభకార్యాలకు సింహాచలం దివ్య క్షేత్రమైన సమీపంలో ఉన్న ఈ కల్యాణ మండపం జాతీయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా కల్యాణ మండపంలో ముందుగా శ్రీ గౌరీమాత విగ్రహము మండప ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమములో జాతీయులు, మహిళలు పాల్గొన్నారు.


ఘనంగా శ్రీవారి కల్యాణం



బేడా మండపంలో వెండి రథంపై స్వామివారికి ఊరేగింపు


అనకాపల్లి, న్యూస్‌లీడర్:
స్థానిక దేమునిగుమ్మం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం పాల్గుణమాసం ఏకాదశి సందర్భంగా స్వామివారికి కల్యాణం ఉదయం 8.26 గంటలకు హెూమంతో ప్రారంభమై శ్రీవారి సమేతంగా బేడా మండపంలో వెండి రథంపై ఊరేగించి అష్ట దిక్పాలకులను బ్రహ్మా, ఇంద్ర, అగ్ని, యముడు, నైరుతి వాస్తు పురుషుడు, వరుణ, అదిశేషుడు, వాయువు, కుబేరుడు, పరమేశ్వర్లను ఆ వాహనంచేసి హెూమంతో కూడిన నైవేద్యాన్ని పెట్టి గరుడ ఆళ్వార్‌ను ఆవిష్కరించారు. పంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారంగా ఏడు రోజులు కల్యాణ కార్యక్రమం నిర్వహించనున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి టిఎన్‌ఎస్ శర్మ, దేవాలయం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. సాయంత్రం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించి, ఆగమశాస్త్ర ప్రకారం అమ్మవారిని అడగడానికి మల్లపరపువారి వీధిలో అడగడం జరుగుతుందన్నారు. రాత్రికి కల్యాణ మహెూత్సవం ఘనంగా జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బూడిద అప్పారావు, రీసు అప్పలాచారి, కూరాకుల భారతి, అర్చకులు పులకండం గిరిబాబు, ప్రసాద్, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'ఈఎస్ఐ ఆసుపత్రిని తరలించొద్దు'



మల్కాపురం, న్యూస్‌లీడర్:
గాంధీగ్రామ్‌లో ఉన్న ఈ.ఎస్.ఐ. ఆసుపత్రికి కార్మిక మంత్రి పితాని సత్య నారాయణ సందర్శించారు. శిధిలావస్థలో ఉన్న ఆసుపత్రి బిల్డింగ్‌ను పరిశీలించి, ఈ.ఎస్.ఐ. ఆసుపత్రి రోగులను సదుపాయులు, వైద్యులు పనితీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీఎస్పీ నాయకులు పెద్దిరెడ్ల నానాజీ పారిశ్రామిక ప్రాంతం హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్తాన్ షిప్‌యార్డు, డాక్‌యార్డు, కోరమాండల్, భెల్, అన్ని కంపెనీల కార్మికులు పారిశ్రామిక ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ.ఎస్.ఐ ఆసుపత్రి ఇక్కడ నుండి నగరానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ ఆసు పత్రిని తరలించవద్దని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆసు పత్రి సిబ్బంది, సిటు, బీఎస్పీ.నాయకులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలు పెంపకందార్లను ఆదుకోవాలి



మాట్లాడుతున్న శ్రీరామ్


అనకాపల్లి, న్యూస్‌లీడర్: గొర్రెలు, మేకలు పెంపకందార్లు పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని విశాఖజిల్లా గొర్రెలు, మేకలు పెంపకందార్లు సహకార యూనియన్ ఛైర్మన్ గంటా శ్రీరామ్, డైరెక్టర్ ఉరికిటి సూర్యనారాయణ అన్నారు. సోమవారం అనకాపల్లి మండలం మాకవరం గ్రామ ప్రాథమిక గొర్రెలు పెంపకందార్ల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకలు పెంపకందార్లకు 2016 నవంబరు జీవో 63 ప్రకారం 580కోట్లు రూపాయలతో ప్రభుత్వం ప్రణాళిక చేసిందన్నారు. అయితే రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రణాళిక అమలు చేయలేదని, గొర్రెలు, మేకలు పెంపకందార్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు. గొర్రెల సహకార సంఘానికి ఐదు ఎకరాలు భూమిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు నంబారు వీరునాయుడు, బంధం కొండలరావు, నంబారు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
మంగళవారం 27-2-2018

కొనసాగుతున్న దీక్షలు

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్ లీడర్: బోయ, వాల్మీకి కులాలను గిరిజన జాబితాలో చేర్చుతూ చేసిన శాసనసభ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రధాన డిమాండ్తో ఆదివాసీ సంఘాల జెఎసి చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి .ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు దీక్ష కొనసాగుతూనే ఉంటుందని సంఘ నాయకులు తెలిపారు .ఈ దీక్షలో నిమ్మ కాంతారావు ,హెచ్ ప్రసాద్,శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు .

విశాఖలో మూడో సమ్మిట్ హిట్



- మరింత ఉత్సాహంగా రెండో దశ జలసంరక్షణ
- ఇంటర్ మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి
- రోజు కూలి రూ.187 చెల్లిస్తూ అందరికీ ఉపాధి కల్పించాలి
- నీరు-ప్రగతి,వ్యవసాయంపై టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి:

విశాఖలో మూడో సమ్మిట్ విజయవంతం కావడం శుభపరిణామమని, మూడు సమ్మిట్‌లలో ఒప్పందాలన్నీ 13జిల్లాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా జరిగాయని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. "జలసంరక్షణ ఉద్యమం సత్ఫలితాలు ఇస్తోంది. రాష్ట్రంలో భూగర్భజలాలు 1.6మీ. పెరిగాయి, రాయలసీమలో 4.6అడుగులు పెరిగాయి. రెండో దశ జలసంరక్షణ ఉద్యమం మరింత ఉత్సాహంగా నిర్వహించాలి. కాలువల్లో నీటిప్రవాహానికి ఉన్న అవరోధాలు తొలగించాలి, గుర్రపుడెక్క పూర్తిగా తొలగించాల"ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం ఉదయం నీరు-ప్రగతి,వ్యవసాయంపై టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడుతూ నరేగా ద్వారా గ్రామాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలన్నారు. 24కోట్ల పనిదినాల లక్ష్యాన్ని చేరుకోవాలని, రోజుకు 15లక్షల పనిదినాల లక్ష్యంలో ప్రస్తుతం 11లక్షల పనిదినాలకు చేరామని, ఇది మరింత మెరుగుపడాలన్నారు. "14వ ఆర్థికసంఘం నిధులు రూ.745కోట్లు విడుదలచేశాం. గతంలో ఉన్న నిధులు రూ.300కోట్లు కూడా పూర్తిగా వ్యయం చేయాలి.మొత్తం రూ.1045కోట్లతో గ్రామాల్లో మౌలికవసతులు అభివృద్ధి చేయాలి. అన్ని గ్రామాలు టెన్ స్టార్ రేటింగ్ లో ముందుండాల"న్నారు. కరవు మండలాలలో అదనంగా మరో 50పనిదినాలు కల్పించాలని, రోజు కూలి రూ.187 చెల్లిస్తూ అందరికీ ఉపాధి కల్పించాలని ఆదేశించారు. రబీలో వర్షపాతం లోటు అధికంగా ఉన్నప్పటికీ సాగువిస్తీర్ణం 95శాతానికి చేరుకున్నామని, దిగుబడులు తగ్గకుండా చూడాలన్నారు. రెయిన్ గన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సమర్ధ నీటి నిర్వహణ ద్వారా సాగునీటి కొరతను అధిగమించాలని, కరవును అధిగమించడంలో దావోస్ సదస్సులో చర్చించిన విధానం ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాలలో చేపట్టి ఫలితాలను విశ్లేషించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పరీక్షలు రాసే ఇంటర్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆర్టీసి బస్సులు ప్రత్యేకంగా నడపాలని, అవాంతరాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాలని, పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ అధికారులకు రెవిన్యూ, పోలీస్ తదితర శాఖలు పూర్తి సహకారాన్ని అందించాలని తెలిపారు. పింఛన్ల పంపిణీకి నగదు కొరత లేకుండా చూడాలని, గతంలో రూ.500కోట్లు నగదు విడుదల చేయాలని ఆర్బీఐకి లేఖ రాశామంటూ మరో రూ.500కోట్ల నగదును విడుదల చేయాలని కోరుతామన్నారు. వేసవిలో పశుగ్రాస కొరత లేకుండా శ్రద్ధ వహించాలని, ప్రతి పశువుకు పోషకాహారం అందించాలన్నారు. గత ఏడాది ఎంత పశుగ్రాసం ఇచ్చాం, దానిని రెట్టింపుచేస్తే పాల దిగుబడి ఎంత పెరుగుతుందనేది విశ్లేషించాలని, దానికి తగ్గట్లుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుచేయాలని తెలియజేశారు. ఉపాధిహామీ కింద నర్సరీలు అభివృద్ధి చేయాలని, వాటిలో పెంచిన మొక్కలను రహదారులకు ఇరువైపులా ప్లాంటేషన్ కు వినియోగించుకోవాలన్నారు. తద్వారా పర్యావరణం అభివృద్ధికి కూడా నరేగా నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాయు కాలుష్యం నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని పీల్చే గాలి నాణ్యత(ఎయిర్ క్వాలిటీ) మెరుగుపరచాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి,వ్యవసాయం ముఖ్యకార్యదర్శులు జవహర్ రెడ్డి, రాజశేఖర్, గోపాలకృష్ణ ద్వివేది, పంచాయితీ రాజ్ కమిషనర్ రామాంజనేయులు, రియల్ టైం గవర్నెన్స్ ఎండి అహ్మద్ బాబు, సెర్ప్ సీఈవో కృష్ణమోహన్, జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర రావు, ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ ఉదయలక్ష్మి, వివిధ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



వైద్యం నిర్వహిస్తున్న దృశ్యం

గాజువాక, న్యూస్‌లీడర్: దంతాల సంరక్షణపై ప్రజలు నిర్లక్ష్యంగా ఉంటారని వాటిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతక సమస్యలు ఉత్పన్నమైయ్యే ప్రమాధం ఉందని పార్థాడెంటల్ గాజువాక శాఖ డా॥ సందీప్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆటోనగర్ పరిధి తుంగ్లాంలో గల ప్రజలకు దంతాల సంరక్షణకై అవగాహన కల్పించే క్రమంలో సువర్ణా శ్రీనివాస్ అపార్టు మెంట్లో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు దంత పరీక్షలు నిర్వహించి దంత సంరక్షణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ సందీప్ మాట్లాడుతూ పార్థా డెంటల్ క్లీనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డా॥ పార్థసారథి ఆదేశాలతో ఉచిత దంత వైద్యశిభిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు దంతవైద్యం అందుబాట్లోకి తీసుకు రావాలన్నదే చైర్మన్ పార్థసారథి ఆశయమని తెలిపారు. సామన్యులకు సైతం అందుబాట్లో దంత వైద్యం ఉండాలని బాజాజ్ ఫైనాన్స్ కంపెనీతో ఒప్పందంలో బాగంగా లోన్ సౌకర్యాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. తక్కుధరకు దంత వైద్యాన్ని అందించడమే కాకుండా సులభ వాయిదాల పద్దతిలో చెల్లింమకొనే వీలు కల్పించారని తెలిపారు. దంతాల సంరక్షణపై నిర్లక్ష్యం తగదని తెలిపారు. అనంతరం పలువురు నేతలకు దంత సంరక్షణపై అవగాహన కల్పించడమే కాకుండా సలహాలు, సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక అపార్టు మెంట్ ప్రజలు పాల్గొన్నారు.

ఆహార నియామాలతో ఆరోగ్యం

వీరమాచినేని రామకృష్ణారావు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: పకృతికి దగ్గరగా వున్నవి మాత్రమే ఆహారంగా తీసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించగలమని వీరమాచినేని రామకృష్ణారావు అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ మైదానంలో ఆదివారం సాయంత్రం ఆహార నియామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సందేహాలను తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల నుండి షుగర్, బీపీలను తరమికొడదామని పిలుపునిచ్చారు. ఆహారంలో కొన్ని పద్ధతులును పాటించి, అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకోవడం వలన డాక్టర్ల అవసరం తగ్గుందన్నారు. అధిక శాతం మందిని వేదిస్తున్న మధుమేహం సాధరణ జలుబు, దగ్గు లాంటిదేనని అన్నారు. దీనిని శాశ్వతంగా ధరిందాల్సిన అవసరం లేదన్నారు. కెనడాకు చెందిన నెఫ్రాలజిస్టు సూచనలు తీసుకుని తెలుగు ప్రజలకు అనుగుణంగా తాను ఆహార నియమాలను రూపొందించానని వెల్లడించారు. అయితే ఇవి వైద్యులు సూచిస్తున్న వాటికి పూర్తి భిన్నమని అన్నారు. తన సూచనలతో బరువు తగ్గడం చాలా సులభతరమని, లక్షలాది మంది అవి పాటస్తూ వారి బరువును తగ్గించుకుంటున్నారని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఒక మధుమేహం కేసు కూడ వుండకూడదనేది తన లక్ష్యమన్నారు. వ్యాయమాలు, ఆహార నియంత్రణ ద్వారా మనిషి సన్నబడదని పేర్కొన్నారు. ఇన్సులిన్ సక్రమంగా క్రమ పద్ధతిలో నిర్వహిస్తే శరీర బరువు పూర్తిగా నియంత్రణలోనికి వస్తుందన్నారు. పొట్టు వున్న బియ్యం మాత్రమే తీసుకోవాలని, కాని ఇప్పుడు పూర్తిగా పాలిష్ పెట్టిన తెల్లని రైస్ తీసుకోవడం వలన కేవలం పిప్పును మాత్రమే తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రర్ ఉమామహేశ్వరరావు, పైడా కళాశాల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

ఆచార్య ఉమా మహేశ్వరరావు



ఏ.యూ.,న్యూస్ లీడర్ : ఆంగ్ల భాషపై పట్టు సాదించే దిశగా ప్రతీ విద్యార్థిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఏయు రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ లోని దివ్యాంగుల కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ఇంగ్లీషు కమ్యూనికేషన్ స్కిల్స్ పైలట్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆయన పాల్గొన్నారు. సాఫ్ట్ స్కిల్ మెంటర్ చల్లా అభిషేక్ కృష్ణవీర్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఇందులో భాగంగా 25 మంది దివ్యాంగులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. అనంతరం దివ్యాంగుల విభాగ సంచాలకులు ఆచార్య సుబ్బారాయుడు మాట్లాడుతూ శారీరక లోపాలను అధిగమించి దివ్యంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని, వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన దివ్యంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సామాజిక బాధ్యతతో ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలన్నారు.దివ్యాంగులు సమాజంలో ఒక భాగమేనని, అందువల్ల వారిని సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో ఆచార్య బైరాగి రెడ్డి,డా.కె సీతామాణిక్యం, దివ్యాంగుల ప్రెసిడెంట్ రామస్వామి, చక్రవర్తి,, తదితరులు పాల్గొన్నారు

గిరాకీ ఉన్నా గిట్టుబాటు లేదు



జనులు అమ్ము... సంతలో చింతపండ

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్ లీడర్: మన్యంలో చింతపండుకు మంచి గిరాకీ ఉంది.ఇక్కడ పండిన చింతపండు తీయగా ,పుల్లపుల్లగా ,రుచిగా ఉంటుంది .మైదానంలో పం డేచింతపండు కంటే మన్యంలో పండే చింతపండు కుమంచి గిరాకీ ఉంది .కానీ ధర మాత్రం ఆశించనంత లో లేకగిరిజనులు ఉసూరుమంటున్నారు .సీతంపేట మండలంలో పదివేల ఎకరాల్లో చింతపండు పండుతుంది .ఈ ఏడాది వర్షాలు లేక పంట సగానికి తగ్గింది .కొండలపై ఆయాస ప్రయాసపడి సంతకుకావిడతో మోసుకొని కొని వస్తే గిట్టుబాటు ధరలేక ఆవేదన చెందుతున్నారు .కావిడ ధర కేవలం వెయ్యి రూపాయలు ,11వందల పలుకుతుంది గిరిజనులఉత్పత్తుల్లో ఎక్కువ అదాయాన్నిచ్చే పంట చింతపండు మాత్రమే ,దీనికి మద్దతు ధర లేకపోవడం గిరిజన విచారం వ్యక్తం చేస్తున్నారు .జిసిసి కొనుగోలు చేసి ఆశ్రమ పాఠశాలలకు ,గురుకులాలకు పంపిణీ చేసేందుకు ఉపయోగపడుతుంది .కానీ జిసిసి కనీస ధర పది రూపాయలు పెట్టడం ఆందోళనకరంగా ఉంది ,ఒకరకంగా దళారులను ప్రోత్సహించేటట్లు ఉంది .మార్కెట్ ధరకంటే సగంధరకుకూడా జిసిసితీసుకోవడం లేదు అనిగిరిజనుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .పీఓ దృష్టి సారించి కనీస ధర ఏర్పాటు చేయవలసిందిగా గిరిజనులు కోరుతున్నారు .

స్థానిక పత్రికలపై వివక్ష తగదు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్థానిక దినపత్రికలు, పిరియాడికల్స్ పట్ల ప్రభుత్వం వివక్షత చూపిస్తోందని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ఎన్ఏ- విశాఖపట్నం) సర్వసభ్య సమావేశంలో ఆయా పత్రికల నిర్వాహకులు ధ్వజమెత్తారు. అసోసియేషన్ సమావేశం విశాఖ నగరంలోని నార్ల వెంకటేశ్వర భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కన్వీనర్, మనభూమి దినపత్రిక ఎడిటర్ పి.సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ స్థానిక పత్రికల గొంతు నొక్కే విధం గా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, జర్నలిస్టులకు ముఖ్యంగా స్థానిక పత్రికలకు నష్టం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త అక్రిడేషన్ నిబంధనల జీవోను విడుదల చేయా లని భావిస్తుందని అలాంటి ఆలోచ నను విరమించి తక్షణం అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మిస్టర్ ఆంధ్రా పోటీలకు బాడీబిల్డర్స్ జట్లు ఎంపిక




గాజువాక, న్యూస్‌లీడర్: బాడీ బిల్డింగ్ క్రీడలు దేశంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాధించుకొన్న క్రీడలుగా పేరుపొందాయని వైసిపి నాయకులు, అసోషియేషన్ ప్రెసిడెంట్ తిప్పల దేవన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బాగంగా సోమవారం విశాక న్యూ ఫిట్‌నెస్ బాడీ బిదల్డర్స్ అసోషియేషన్ అద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చినెలలో పశ్చిమ గోదావరి ఏలూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు విశాఖ జిల్లా జట్లు ఎంపిక కావడం ఆనందదాయంకమని తెలిపారు. ఎంపికైన వారిలో సీనియర్ విభాగం నుండి పి. పొల్లణ 55 కెజీలు, టిఆంజనేయులు 60 కెజీలు, కె శ్రీను 65 కెజీలు, యం నవీన్‌కుమార్ 70 కెజీలు, కె సతీష్ 75 కెజీలు, టి శ్రీనివాసరావు 75 కెజీలు, కె రాజు 70 కెజీలు, జి నరేంద్ర 80 కెజీలు, త్రినాథ్ 85 కెజీలు, టిశ్రీను 85 కెజీలు, చైతన్యప్రభు 95 కెజీలు బాడీ బిల్డింగ్ క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ పిరమణ,పివి సాయి,డినాగరాజు, జి సాహు, ఫిజికల్ చాలెంజర్స్ బి కోటి రెడ్డి, ఎ విజయ్ తో పాటుగా ఎస్‌రాజారావు తదితరులు పాల్గొన్నారు.

376 వ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం



ఏ.యూ, న్యూస్‌లీడర్: ఆంధ్రా యునివర్సిటి ప్రాంగణంలో గల కాన్వకేషన్ హాల్‌లో ఆర్ట్ ఒఫ్ లివింగ్ టీమ్ అపెక్స్ బాడి మెంబర్ రాధా కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన స్వామీజీ ఆధ్వర్యంలో 376 వ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నిర్విరామంగా జరుగుతున్న స్వచ్ఛ భారత్ అవగాహనా కార్యక్రమానికి సుమారు 250 మంది వాలంటీర్స్ తో పాటు, ఆంధ్రా యునివర్సిటీ విద్యార్థులు పెద్ద యెత్తున పాల్గొని కాన్వకేషన్ హాల్ చుట్టూ ఉన్న సుమారు 1 టన్ను చెత్తను శుభ్రపరచడం జరిగింది. రాధా కృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి బిజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు ఆదారి కిశోర్ కుమార్ తో పాటు పెద్దయెత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను పరిష్కార వేదిక



విజయగనరం, న్యూస్‌లీడర్: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ జి. పాలరాజు సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"ను నిర్వహించారు. విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 19ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు.ఈ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశంలను పరిశీలించి, వాటిని వాటిపై చర్యలు చేపట్టి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాదుల విభాగంకు వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణమే స్పందించాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ రామకృష్ణ పాల్గొన్నారు.

ఉజ్వల భవితకు పాఠశాలే పునాది

ఘనంగా రవీంద్ర భారతి పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వ్యక్తి ఉజ్వల భవితకు పునాది వేసేది పాఠశాలేనని రవీంద్ర భారతి పాఠశాలల నార్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎస్.వెంకటేష్ అన్నారు. సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో నిర్వహించిన రవీంద్ర భారతి పాఠశాల ఎంవిపి శాఖ వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్ మేధావులను తీర్చిదిద్దే ప్రక్రియ పాఠశాల నుంచి ప్రారంభం అవుతుందన్నారు. నిపుణులైన అధ్యాపకులు అందించే విశ్లేషణాత్మక బోధన విధానం విద్యార్థులకు అవసరమైన పరిపూర్ణ జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. అధ్యాపకులే మార్గదర్శకులుగా విద్యార్థి జీవితాన్ని మలచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర డీన్ జి.ఆర్ వసంత, పాఠశాల డీన్ ఎస్.రవి ప్రసాద్, ప్రధాన ఆచార్యురాలు వి.లక్ష్మిలు పాల్గొని ప్రసంగించారు. ప్రతిభావం తులైన పాఠశాల పూర్వవిద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. విద్యార్థులు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యతో సమానంగా సాంస్కృతిక పటిమను ప్రదర్శించి విద్యార్థులు అందరి మనసులను దోచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉర్రూతలూగిస్తున్న.. లఘు చిత్రాల సందడి



చిత్ర కథను వినాయకుని ముందు సమర్పిస్తున్న యూనిట్ సభ్యులు

విజయనగరం: విజయనగరం జిల్లాలో షార్ట్ మూవీల హవా జోరందుకుంది. అయితే వీటి నిర్మాణ బాధ్యతలు చేపట్టడంలో అందరూ కాస్త తటపటాయించవచ్చు కానీ, దర్శకులు నవీన్‌కుమార్, అఖిల్ ఖండవిల్లి మాత్రం ఉర్రూతలూగిస్తూ నిర్మాణ భారాన్ని సునాయాసంగా చేపడుతున్నారు. పేర్లు ఇటీవల షార్ట్ మూవీస్ నిర్వాహకులకు, నటులకు పరిచయం చేయనక్కర్లేదు. నిండా రెండుపదులు నిండని వీరి చిత్రాలు చాలా పరిపక్వతతోనే ఉంటాయి. ఇప్పుడు ప్రొడక్షన్ నెం.6 ప్రారంభించారు. అయితే ఆషామాషీగా కాదు. నటులకు, సాంకేతిక వర్గానికి ముందు శిక్షణ ఇవ్వాలని జిల్లాలో మొదటిసారిగా వర్క్‌షాపు ఏర్పాటుచేశారు. మున్నామైఖేల్ డాన్స్ అకాడమీలో ఈ వర్క్ షాపు నిర్వహించగా...విశేష స్పందన లభించింది. తమ సహకారాన్ని అందించగా...సుమారు 25 మంది ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు. కథారచయిత్రి గీతారాణి, మాటల కూర్పు గౌతమ్ కుమార్, దినవహి జ్ఞానదీప్, ఛాయగ్రాహకులు అశోకా దబ్బీరు, సంగీతకర్త వంశీకాంత్ రేఖన, వారివారి రంగాల్లో మెళుకువలు, అభినయానికి తగ్గ ప్రొఫైల్స్ ఎలా వుండాలో తెలిపారు. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ శ్రీకాంత్ శర్మ, హర్షవర్ధన్ నిర్మాణవ్యయానికి చెందిన విషయాలు వివరించారు. ప్రొడక్షన్.6 షూటింగ్ మూహూర్తం స్థానిక సిటీ బస్టాండ్‌లోని వినాయక దేవాలయంలో షూటింగ్ ఘనంగా ప్రారంభమైంది. దర్శకులు ఎం.నవీన్ కుమార్, అఖిల్ ఖండవిల్లి తదుపరి హీరో..హీరోయిన్‌లు ప్రశాంత్ గ్రేసి,కీర్తన, శ్రీలత, మహేష్, గద్దెప్రసాద్, సత్యలత తదితర నటవర్గంతో చిత్రాన్ని ముందుకు తీసుకెళ్ళారు.పాటల రచయితలు, గీతారాణి, ఎం.విజయభాస్కర్, దర్శకత్వం బాధ్యతలు వహిస్తున్న ఎం.నవీన్‌కుమార్, అఖిల్ ఖండవిల్లిలకు లఘుచిత్రాల జోరు పెరుగుతున్న దశలో క్రైమ్, సస్పెన్స్‌తో కూడిన రెండు పార్టులుగా రెండు గంటల నిడివి గల ఇండిపెంటెంట్ చిత్రాన్ని తీయటం సాహసమే అవుతుంది.

మన్యం అభివృద్ధికి మంచి పథకాలు

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీటర్: మన్యం అభివృద్ధికి మంచి పథకాలు ప్రవేశ పెట్టామని ఐటీడీఏ పీవో యల్.శంకర్ తెలిపారు .విశాఖపట్నంలో జరిగిన గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీరావత్ నిర్వహించిన అన్ని పివోల సమావేశంలో పాల్గొని వివరించారు .మన్యం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టుపీఓ తెలిపారు .గిరిజన యువతకు యన్ ఓ సిద్వారా శిక్షణ ఇప్పించి కాంట్రాక్టరలుగా తయారు చేశామని వివరించారు .పాఠశాలల్లో డ్రాపౌట్స్ శాతం తగ్గించగలిగాం అని తెలిపారు .ఐటీడీఏ ద్వారా చేపడుతున్న వివిధ పథకాల గూర్చి వివరించారు.

నాగన్నదొర మృతికి సీపీఎం సంతాపం



నక్కపల్లి, న్యూస్‌లీడర్: సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక నేత నాగన్నదొర అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందారు. ఆయన మృతికి సీపీఎం విశాఖ జిల్లా కమిటీ వారి కుటుంబాని ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది.

నాగన్నదొర పార్థవదేహానికి సిపియం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం నివాళర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో లోకనాథం మాట్లాడుతూ సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త, నక్కపల్లి ప్రాంతంలో మొదటితరం కమ్యూనిస్టు నాయకుల్లో ఆయన ఒకరని, ఆ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని విస్తరించడానికి కృషిచేసిన నాయకులు. పాయకరావుపేట ప్రాంతంలో కార్మికవర్గ ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకమైన పాత్ర పోషించారని అన్నారు. నాగన్నదొర మేనమామ ముద్దా తమ్మయ్య స్ఫూర్తితో సీపీఎం పార్టీలోకి వచ్చి తన తుదిశ్వాస విడిచేవరకు పార్టీలోనే కొనసాగారని, ఆ ప్రాంతంలో అనేక మందిని పార్టీలోకి తీసుకొచ్చి పార్టీ అభివృద్ధికి విశేషమైన కృషిచేసిన నాయకులుని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేశారని తెలిపారు. ప్రజాసేవలో, కార్మికుల పోరాటాల్లో మెలిగిన నాగన్నదొర లాంటి కార్యకర్తను కోల్పోవడం సీపీఎం పార్టీకి తీరని లోటు. ఆయన ఏ ఆశయం కోసం పరితపించారో ఆ ఆశయాన్ని ముందుకు తీసుకురావడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులన్నారు. నివాళర్పించినవారిలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరావు, ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎ.బాలకృష్ణ, ఆర్.రాము, కర్రి అప్పారావు తదితరులు వున్నారు.

సీఎం టార్గెట్ ఇచ్చారు

దేశంలో ప్రతి 10 ఫోన్లలో 8 ఏపీలోనే తయారవ్వాలని

భాగస్వామ్య సదస్సులో మంత్రి లోకేశ్



అమరావతి:

ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. వైజాగ్‌లో జరుగుతోన్న సిఐఐ భాగస్వామ్య సదస్సులో సోమవారం ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీల అధినేతలు, సిఈఓ లతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నాంమని, పలు పాలసీలు, రాయితీలు కల్పిస్తున్నామని తెలిపారు. కంపెనీలు త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు అనుమతులు, భూములు వేగంగా కేటాయిస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఒక్క మొబైల్ ఫోన్ కూడా ఇక్కడ తయారు కాలేదని, ప్రస్తుతం దేశంలో తయారవుతున్న ప్రతి పది ఫోన్లలో 2 అంధ్రప్రదేశ్‌లో తయారు అవుతున్నాయన్నారు. రిలయన్స్ రాకతో ఈ సంఖ్య 5 కాబోతుందన్నారు. కానీ దేశంలో తయారు అయ్యే పది ఫోన్లలో 8 అంధ్రప్రదేశ్‌లో తయారయ్యేలా చర్యలు తీసుకోవాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చినవారందరికి కృతజ్ఞతలు తెలిపారు. అంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి క్లస్టర్ మోడల్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. చిప్ డిజైన్, బ్యాటరీ తయారీ దగ్గర నుంచి పూర్తి స్థాయి వస్తువుల తయారీ అంధ్రప్రదేశ్ లో జరిగేలా పూర్తి స్థాయి ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

యూరీ సెక్టార్ పరిధిలో భీకర కాల్పులు

సరిహద్దులో అప్రమత్తత...



యూరీ:

భారత్ - పాక్ సరిహద్దులోని యూరీ సెక్టార్‌లో అత్యంత అప్రమత్తత ప్రకటించారు. యూరీ సెక్టార్‌లోని హాజీ పీర్ వద్ద పాక్ బలగాలు కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడిచాయి. మోర్టారు షెల్స్, శతఘ్నులను ప్రయోగించుకునేంతవరకు పరిస్థితి చేజారడంతో.. ఆదివారం తెల్లవారుజాము నుంచే మసీదుల్లోని లౌడ్ స్పీకర్లను వినియోగించి సరిహద్దుల్లోని గ్రామాలు ఖాళీ చేయాలంటూ భారత సైన్యం హెచ్చరికలు జారీ చేసింది.

2003లో జరిగిన ఒప్పందం ప్రకారం ఇరు దేశాల సైన్యాలు శతఘ్నుల వినియోగాన్ని నిలిపివేయగా, సుమారు 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత భారీ శతఘ్నులను ఉపయోగించి ఇరు పక్షాలు పరస్పరం దాడులుచేసుకున్నాయి. దీంతో అక్కడ నివసించే దాదాపు 8000 మంది ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిన్న ఉదయం 11.50 గంటల సమయంలో పాక్ సైన్యం ఎటువంటి కవ్వింపు చర్యలు లేకుండానే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, ఆ తరువాత సరిహద్దు వెంబడి కాల్పులు జరుపుతోందని, పాక్ కాల్పులకు దీటుగా భారత సైన్యం జవాబిస్తోందని శ్రీనగర్ లోని రక్షణశాఖ ప్రతినిధి రాజేష్ ఖలియా తెలిపారు.

377 వ రోజు స్వచ్ఛభారత్ పోస్టర్ రిలీజ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆదారి కిషోర్ కుమార్ అధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని, రుద్ర పూజ సందర్భంగా ఏయూ కి వచ్చిన రవిశంకర్ గురూజీ, ఆర్ట్ ఒఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేరుపడిన తరువాత మొట్ట మొదటి సారిగా రావడం గర్వకారణం గా భావిస్తూ 377 వ రోజు స్వచ్ఛభారత్ సిడి పోస్టర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరింపచేసారు.

స్వామీజీ మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ తో పాటు జమ్మూ & కాశ్మీర్, ఢిల్లీ, కేరళ , ఒడిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో చేపట్టిన, ఇది చాలా మంచి కార్యక్రమమని ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చాలా చేయాలని, యువత స్వచ్ఛత వైపు పయనించాలని, అలాగే స్వచ్ఛమైన మనస్సుతో ఉండాలని, తద్వారా మాత్రమే స్వచ్ఛ భారతావనిని తద్వారా స్వచ్ఛ ప్రపంచాన్ని నిర్మించినవారవుతామని చెబుతూ, కిషోర్ కుమార్ కు తన అభినందనలను, ఆశీర్వచనాలను అందజేయడం జరిగింది. స్వచ్ఛభారత్ భాగస్వాములవుతున్న వ్యక్తులందరికి స్వామీజీ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ బాడీ మెంబర రాధా కృష్ణతో పాటు వారి అనుచరులు మరియు గీతం ప్రెసిడెంట్ ఎం వి వి ఎస్ మూర్తి, రిటార్డ్ డైరెక్టర్ కాండ్రేగుల చంద్ర రావు, అవుగడ్డ రామ మూర్తి నాయుడు పాల్గొన్నారు.



నా అకౌంట్ హ్యాక్ అయింది: రాధిక



చెన్నై:

టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతున్న కొద్దీ వాటి దుర్వినియోగం సెలబ్రిటీలకు చిక్కులు తెచ్చిపెడుతోంది. సెలబ్రిటీల సోషల్ మీడియా అకౌంట్లు హ్యాకింగ్ చేసి వాటి నుంచి అసభ్యకర పోస్టులు, లేక తమను గిట్టని వర్గంపై ట్వీట్లు చేస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తాజాగా దక్షిణాది ప్రముఖ సినీనటి రాధికా శరత్‌కుమార్ ట్విటర్ అకౌంట్ హ్యాకింగ్‌కు గురైంది. దీనిపై ఆమె ఆందోళన వ్యక్తం చేయగా.. నెటిజన్లు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. 'నా ట్విటర్ అకౌంట్ హ్యాక్ అయింది. ఈ సమస్య నుంచి బయటపడేదాక నాకు మద్దతుగా నిలవాలంటూ' నటి రాధిక ట్వీట్ ద్వారా విజ్ఞప్తిచేశారు. డోంట్ వర్రీ మేడమ్ అంటూ ఆమె ఫాలోయర్లు రీ-ట్వీట్లు చేస్తున్నారు. కాగా, ఇటీవల పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ, ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్, బీజేపీ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్, రాజ్యసభ సభ్యుడు స్వపన్ దాస్‌గుప్తాల ట్విటర్ అకౌంట్లు హ్యాకింగ్‌కు గురైన విషయం తెలిసిందే. హ్యాకింగ్ వెనక టర్కీ కేంద్రంగా పనిచేస్తున్న, పాక్ అనుకూల అయిల్‌దిజ్ టిమ్ బృందం ఉన్నట్లు గుర్తించారు. అంతకుముందు సచిన్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. తన కుమారుడు అర్జున్, కూతురు సారా టెంటూల్కర్‌లకు సోషల్ మీడియా అకౌంట్లు లేవని.. ఆ పేర్లతో ఏవైనా పోస్టులు కనిపిస్తే నమ్మవద్దని సచిన్ కోరారు. సారా పేరుతో ట్విటర్ ఖాతా తెరిచి ట్వీట్లు చేస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.

బాసరకు పోటెత్తిన భక్తులు



బాసర:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర ఈ రోజు భక్త సంద్రాన్ని తలపించింది. సోమవారం ఏకాదశి మంచిరోజు కావడంతో భక్తుల రాకకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఒక్కరోజు ముందు నుంచే భక్తులు బాసర దారిపట్టారు. ఉదయం భక్తులు గోదావరి నిత్యహారతిలో పాల్గొని అమ్మవారి చెంతకు చేరుకున్నారు. చిన్నారులకు పెద్దయెత్తున అక్షరాభ్యాసం చేయిస్తున్నారు. మరికొందరు అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. వివిధ జిల్లాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరావడంతో అమ్మవారి దర్శనానికి 6 గంటల సమయం పడుతోంది.

ప్రభుత్వ విప్ వాహనాన్ని ఢీకొన్న కారు

లైన్‌మెన్ మృతి.. మరొకరికి గాయాలు



కరీంనగర్ :

కరీంనగర్‌లోని గోదావరిఖని బైపాస్ రోడ్డులో యూటర్న్ తీసుకుంటున్న ఇన్నోవాను వెనుక నుంచి మరో కారు ఢీకొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం బెల్లంపల్లికి చెందిన లైన్‌మెన్ కుందారపు గోపాల్, మరో వ్యక్తితో కలిసి కరీంనగర్ వైపు ఆల్టో కారులో వస్తున్నాడు. బైపాస్ రోడ్డులోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద రాష్ట్ర ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్ డ్రైవర్ కారులో డీజిల్ పోసుకుని యూటర్న్ తీసుకుంటుండగా లైన్‌మెన్ గోపాల్ ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోపాల్ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రుడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సింహాద్రి అప్పన్న సన్నిధిలో కేంద్రమంత్రి

సింహాచలం:

భారత దేశంలో దారిద్ర్య నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి సురేష్ ప్రభు అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహాలక్ష్మీ నృసింహ స్వామివారిని కేంద్ర సురేశ్‌ప్రభు, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి ఈఈవోవి రామచంద్ర మోహన్ ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చెసారు .అనంతరం కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు.





బేడా మండపం ప్రదక్షిణ చేశారు. ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని, జ్ఞాపికను అందజేశారు. అనంతరం మీడియాతో సురేశ్ ప్రభు మాట్లాడుతూ.. విశాఖలో గత రెండురోజులుగా జరుగుతున్న పెట్టుబడుల భాగస్వాముల సదస్సులో పాల్గొన్నానని.. అందులో భాగంగా స్వామివారిని దర్శించుకున్నట్లు చెప్పారు. దేశంలో ఉన్న ప్రముఖ దేవాలయాల్లో సింహాచలం అప్పన్నస్వామి దేవాలయం రెండోదని.. స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామాన్ని దత్తత తీసుకోవడం తీసుకున్నానని.. అక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.

ఎంతో కొంత తిరిగివ్వాలి

సీఐఐ సదస్సులో రవిశంకర్ గురూజీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సమాజంపై నమ్మకం ఉంటే ఆ సమాజ అభివృద్ధిని ఎవరూ ఆపలేరని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ అభిప్రాయపడ్డారు. స్వయంగా ఎదగటంతో పాటు సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలన్న దాతృత్వ గుణం ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి నైతిక విలువలతో కూడిన క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక భావన, ధ్యానం, వ్యవస్థలపై విశ్వాసం వంటి అంశాలతో ఇవి ముడిపడి ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖలో జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో మూడో రోజు 'ఫ్లీనరీ విత్ సోషల్ ఐకాన్' పేరిట నిర్వహించిన సమావేశంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురూజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ ప్రశ్నలకు సమాధానమిచ్చారు. వ్యక్తితో పాటు సమాజంపై ఒత్తిడి తగ్గినప్పుడే సదరు సమాజం వృద్ధిపథంలో దూసుకుపోతుందని రవిశంకర్ గురూజీ అభిప్రాయం వ్యక్తం చేశారు. యాంత్రిక జీవనానికి సమాజం అలవాటు పడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఒత్తిళ్లను తగ్గించేందుకు ఒంటరితనం కోసమే ఓ ప్రత్యేక శాఖను బ్రిటన్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించినా యువత దానికి అలవాటు పడకూడదన్నారు. రాష్ట్ర విభజనపై తానూ ఆవేదన చెందినా హైదరాబాద్‌ను విడిచి పెట్టారు కాబట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త రాజధానిని నిర్మించగలుగుతున్నారన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి వైపు దూసుకెళుతోందని రవిశంకర్ వ్యాఖ్యానించారు. ఒత్తిడి తగ్గించటంతో పాటు విలువలు పెంచేందుకు మంత్రులు, అధికారులకు కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరగతులు నిర్వహించామన్నారు.



రాహుల్ అబద్దాలు చెబుతున్నారు



బీదర్:

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా నిప్పులు చెరిగారు. పారిశ్రామిక వేత్తల రుణాలను కేంద్రప్రభుత్వం మాఫీ చేసిందని వ్యాఖ్యానించిన రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడంపై ఆయన మండిపడ్డారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ...' భాజపా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని, ఇందులో భాగంగానే వారి రుణాలన్నింటినీ మాఫీ చేసిందని వ్యాఖ్యానించిన రాహుల్ గాంధీ ఆధారం లేని మాటలు ప్రజలు నమ్మరు. భాజపా ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తుంది. రాహుల్ అబద్ధాలు చెప్పుతున్నారు. వీటన్నింటినీ నిరూపించాలి. వీటికి సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. రైతులందరి సమక్షంలో వారికి క్షమాపణలు కోరుతాను'అని అన్నారు.

'11,400కోట్ల రుపాయలు ఎగవేతకు పాల్పడిన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ విషయంలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. భాజపా ప్రభుత్వం దొంగలకు రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటోందన్న రాహుల్ మాట్లో ఎంత మాత్రం నిజంలేదు. పర్యవేక్షణ లోపించిందని విమర్శిస్తున్నారు. 10ఏళ్ల పాలనలో వారు చేసిందేమిటి? కర్నాటకలో భాజపా అధికారంలోకి వస్తే చెరకు రైతుల కష్టాలు తీరుతాయి. యూపీ తరహాలో చెరకు రైతుల రుణాలు మాఫీ చేస్తాం.ఇది మా మానిఫెస్టోలోనే ఉంది. బీదర్‌లో ఇన్నేళ్లు మూత పడిఉన్న చెరకు కార్మాగారాన్ని తిరిగి ప్రారంభిస్తాం'అని బీదర్‌లో రైతులతో జరిగిన బహిరంగ సమావేశంలో అమిత్ షా అన్నారు.

కొద్దిరోజుల్లో కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, భాజపా పార్టీలు ప్రచారంలో దూకుడు పెంచాయి.

శ్రీదేవి మరణంపై స్పందించిన

టిబెట్ బహిష్కృత ప్రధాని!



టిబెట్:

శ్రీదేవి మరణవార్త యావత్ దేశాన్నే కాదు, పొరుగు దేశాలతోనూ కన్నీళ్లు పెట్టిస్తోంది. దిగ్గజ నటి మరణవార్త తెలిసి దేశంలోని పలువురు రాజకీయ, సినీ ప్రముఖులతోపాటు అభిమానులు మొత్తం షాక్‌కు గురయ్యారు. దాయాది పాకిస్థాన్ లోని ప్రముఖులు, నటులు కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాజాగా టిబెట్ బహిష్కృత ప్రధాని లోబ్‌సంగ్ సాంగే కూడా స్పందించారు. శ్రీదేవి మరణవార్త తనను తీవ్ర వేదనలో ముంచేసిందని పేర్కొన్నారు. లక్షలాదిమంది ఆమె అభిమానుల్లాగే తాను కూడా ఆమెను కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకుంటున్న రోజుల్లో శ్రీదేవి సినిమాలను తెగ చూసేవాడినని గుర్తు చేసుకున్నారు. "లక్షలాదిమందిలాగే నేను కూడా ఆమెను మిస్సయ్యా" అని సాంగే ట్వీట్ చేశారు.

రైల్వే ఉద్యోగాలకు వయోపరిమితి పెంపు



హైదరాబాద్:

రైల్వేశాఖ ఇటీవల విడుదల చేసిన 90 వేల ఉద్యోగాలకు సంబంధించి అభ్యర్థుల వయోపరిమితిని పెంచింది. ఇప్పటివరకు నిర్ణయించిన వయస్సుకు అదనంగా రెండేండ్లను పెంచారు. అసిస్టెంట్ లోకోపైలట్, టెక్నీషియన్ పోస్టులకు జనరల్ అభ్యర్థులకు 28 ఏండ్లు గరిష్ఠ వయోపరిమితి ఉండగా దాన్ని 30 ఏండ్లకు పెంచారు. అదేవిధంగా ఓబీసీలకు 31 నుంచి 33, ఎస్సీ/ఎస్టీలకు 33 నుంచి 35కు పెంచారు.

- గ్రూప్ డీ (లెవల్ - 1) పోస్టులకు జనరల్ అభ్యర్థులకు ఇప్పటివరకు 31 ఏండ్లు ఉండగా ప్రస్తుతం దాన్ని 33 ఏండ్లకు పెంచారు. అదేవిధంగా ఓబీసీలకు 34 నుంచి 36కు, ఎస్సీ/ఎస్టీలకు 36 నుంచి 38 ఏండ్లకు పెంచారు.
- ఆర్‌ఆర్‌బీలు విడుదల చేసిన 1/2018, 2/2018 నోటిఫికేషన్ల దరఖాస్తు గడువులను మార్చారు.
- సవరించిన తేదీలు: ఫిబ్రవరి 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుంది.
- దరఖాస్తుల దాఖలుకు చివరితేదీ: మార్చి 31.

రాహుల్ ద్రవిడ్‌కు షాకిచ్చిన బీసీసీఐ..



టీమిండియా అండర్-19 కోచ్ రాహుల్ ద్రవిడ్ ఒకటి తలస్తే బీసీసీఐ మరొకటి తలచింది. ద్రవిడ్ సమాన ప్రైజ్‌మనీ డిమాండ్‌ను వ్యతిరేకంగా అర్థం చేసుకున్న క్రికెట్ బోర్డు అతడికిచ్చిన దాంట్లో ఏకంగా రూ.25 లక్షలు కట్ చేసింది.

అండర్-19 ప్రపంచకప్‌ను దేశానికి అందించడంలో కీలకపాత్ర పోషించిన ద్రవిడ్‌కు బీసీసీఐ రూ.50 లక్షల ప్రైజ్ మనీ ప్రకటించింది. క్రికెటర్లకు రూ.30 లక్షల చొప్పున, సిబ్బందికి రూ.20 లక్షల చొప్పున ప్రైజ్ మనీ ఇస్తున్నట్టు ప్రకటించింది.

తనకు రూ.50 లక్షలు, సిబ్బందికి రూ.20 లక్షలు ప్రకటించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ద్రవిడ్.. వారు కూడా తనలాగే కష్టపడ్డారని, ప్రైజ్‌మనీ విషయంలో ఈ తేడాలెందుకంటూ బోర్డు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. దీంతో స్పందించిన బీసీసీఐ ప్రైజ్‌మనీ ప్రకటనను సవరించింది. గతంలో ద్రవిడ్‌కు ప్రకటించిన రూ.50 లక్షలను రూ.25 లక్షలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ద్రవిడ్ సహా సిబ్బందికి కూడా చెరో రూ.25 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అంతేకాదు.. సపోర్టింగ్ స్టాఫ్ మరింతమందికి ఈ ప్రోత్సాహకం అందించాలని నిర్ణయిస్తూ మరింతమందిని జాబితాలో చేర్చింది.

పారికర్‌కి మరోసారి అస్వస్థత



పనాజీ:

గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ (62) మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఇటీవలే ఉదరసంబంధ సమస్యలతో ముంబయిలో చికిత్స పొందిన ఆయన గురువారం డిశ్చార్జి అయ్యారు. అయితే, ఆదివారం సాయంత్రం పొత్తి కడుపులో నొప్పి రావటంతో గోవా మెడికల్ కాలేజి ఆస్పత్రిలో చేరారు. ఆయన డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విశ్వజిత్ రాణే వెల్లడించారు.

సంచలన వార్తా పత్రిక

లీడర్

8

విశాఖపట్నం | మంగళవారం 27-2-2018

విశాఖ పోర్టు ట్రస్టు ఆఫీసర్స్ టీం ఘన విజయం





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖలోని పోర్టు క్రికెట్ స్టేడియంలో విశాఖపట్నం పోర్టు ఆఫీసర్స్ టీం, తూర్పుకోస్తా రైల్వే ఆఫీసర్స్ టీం ల మధ్య జరిగిన 20-20 క్రికెట్ మ్యాచ్ లో విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఆఫీసర్స్ టీం ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన పోర్టు టీం కెప్టెన్, పోర్టు డిప్యూటి చైర్మన్ పిఎల్. హరానాథ్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన పోర్టు టీం నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. పోర్టు టీంలో రత్నశేఖర్ అత్యధికంగా 46 పరుగులు చేయగా పీ. శ్రీధర్ 30 పరుగులతో నాటౌట్ గా నిలిచారు. రైల్వే జట్టులోఎస్ కే జైన్ 4 ఓవర్లు వేసి 40 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశారు. తరువాత బ్యాటింగ్ కు దిగిన తూర్పుకోస్తా రైల్వే ఆఫీసర్స్ టీం నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 133 పరుగులు చేసి 21 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. రైల్వే టీం తరపున బాలమురళి 35 పరుగులు కిషోర్ 29 రుగుల చేశారు. పోర్టు టీంలో రత్నశేఖర్ 24 పరుగులు ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టారు. గెలుపొందిన విజేతలకు పోర్టు డిప్యూటి చైర్మన్ పిఎల్ హరనాథ్, తూర్పుకోస్తా రైల్వే డీఆర్ ఎం ఎస్ ఎం మాధుర్ లు జ్ఞాపికలు అందజేశారు. బ్యాటింగ్ లో 46 పరులు చేసి బౌలింగ్ లో రెండు కీలక వికెట్లు పడగొట్టిన రత్నశేఖర్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు వరించింది. మ్యాచ్ ను విశాఖపట్నం పోర్టు ట్రస్టు, తూర్పుకోస్తా రైల్వే లకు చెందిన పలువురు ఉన్నతాధికారులు వీక్షించారు.

దేశభక్తి, దైవభక్తి నాణేనికి రెండు ముఖాలు



ధ్యానం మనస్సుని, శరీరాన్ని శాంతపరుస్తుంది

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీశ్రీ రవిశంకర్
- ఏయూలో అంగరంగ వైభవంగా రుద్రపూజ







విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దేశభక్తి, దైవభక్తి నాణేనికి రెండు ముఖాలు. ప్రతి వ్యక్తికి ఆలోచనలో స్పష్టత, పనిలో నిబద్ధత, హృదయంలో పవిత్రత అవసరం. హృదయం పవిత్రత లేని వారు ప్రత్యేకం కావాలని కోరుకుంటున్నా రని ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీశ్రీ రవిశంకర్ పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పండిత్ రవిశంకర్ స్వామిజి యూనివర్సిటిలోని స్నాతకోత్సవ మందిరంలో సోమవారం రుద్రపూజ నిర్వహించారు. వేద పండితుల నేతృత్వంలో జరిగిన ఈ రుద్ర పూజలోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. సుమారు ఏడు వేల మందితో రుద్రపూజను ఉదయం ఆరు గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించారు. పూజలో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు భారతీయ కట్టూబొట్టూ సంప్రదాయలతో భక్తులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన బెంగళూరు ఆశ్రమ గురువు రుషి దేవవ్రత ఆధ్యాత్మిక అంశాలపై ప్రవచించారు. శాంతి స్థాపనే లక్ష్యంగా సమాజం ముందడుగు వేయాలన్నారు. గజిబిజిగా ఉన్న మనస్సును మౌనం దిశగా తీసుకురావటానికి ఇంకా మానసిక విశ్రాంతి, మౌనపు అంచులను చేరుకోవటానికి తగిన పరిస్థి తులు కల్పించబడతాయన్నారు. శారీరక మానసిక ఆధ్యాత్మిక పునరుద్ధరణ కొరకు, ద్యానంతో మన శక్తి నంతటినీ బయటి కల్లోల పరిస్థితుల నుండి మాన సిక ఒత్తికి లేకుండ ఉంటుంద న్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కురుక్షేత్రంగా తయారైంద న్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప సంస్కృతి ఉందని, దీనిని మనం గౌరవించాలని సూచించారు. ధ్యానం మనస్సుని, శరీరాన్ని శాంతపరుస్తుం దని, శరీరానికి పుష్కలంగా ప్రాణశక్తిని అందిస్తుందన్నారు. ధ్యానం శరీరాన్ని తేజస్సుతో నింపడమే కాకుండా కాలక్రమంలో ఆత్మజ్ఞానాన్ని చేస్తుందన్నారు. ప్రకృతి బంధాల నుంచి వీలైనంత స్వేచ్ఛ జీవితాన్ని జీవితాన్ని పొందేలా ధ్యానం సహకరిస్తుందన్నారు. ఈ ఆధునిక జీవితంలో మానవుడు ఆనందం పొందటానికి అనేక వ్యసనాలకు బానిస అవుతున్నారన్నారు. ఇటువంటి ధ్యాన, పూజలతో మానవ జీవితంలో మార్పుల తథ్యమన్నారు.



హైదరాబాద్‌లోని మదర్ థెరిస్సా వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక చైర్మన్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో 400 మంది వృద్ధులకు, చిన్నారులకు భోజనాలు అందజేశారు. బట్టలు, బెడ్‌షీట్లు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. - న్యూస్‌లీడర్ హైదరాబాద్

అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

- గోవింద నామ స్మరణతో మారుమోగిన పరిసర ప్రాంతం
- భక్తి పారవశ్యంలో మునిగిన అశేష భక్తజనం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఇంటిగ్రల్ ఎస్టేట్స్ ఎండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో టొయోటా కారు షోరూమ్ ఎదురుగా గాయత్రి మెడికల్ కాలేజి ప్రక్కన కొమ్మాది ప్రాంతంలో లోకకళ్యాణార్థం విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ "శ్రీ గోవింద సేవా అర్చక బృందం" వారి ఆధ్వర్యలో శ్రీ పాంచరాత్ర ఆగమ ఆ సంప్రదా యంలో జి.శేషాచార్య స్వామి, జి. వాసుదేవా చార్య స్వామి వార్ల సారథ్యంలో శ్రీ వేంకటేశ్వర వైభవ మహోత్సవ శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సంధర్బంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, అర్చన, కొలువు, బాలభోగ నివేదన, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్టి, శ్రీవారికి స్నపన మహోత్సవం, పంచామృ తములు, సుగంధ ద్రవ్యాలు, అరుదైన మూలికా మిశ్రమ జలాలు, వివిద రకాల నదీజలాలు, తీర్థ జలాలతో జరుగు అభిషేక సేవ, అలంకరణ, నివేదన, నీరాజన మంత్రపుష్పములతో ఘనంగా నిర్వహించారు. తదుపరి వేద ,నాద, సంగీత, సాహిత్య, సంకీర్తన సమ్మేళన సంయోగముతో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం తిరుమల శ్రీవారి సాక్షాత్కారం మానసిక దర్శనం, మంగళ నీరాజనం, మహాదాశీర్వచనంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. అశేష భక్తజన సందోహం శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించారు. విశాఖ నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొనాగా వారిని ఇంటిగ్రల్ ప్రతినిధులు స్వామి వారి శేష వస్త్రములతో సత్కరించి తీర్థ ప్రసాదములు, జ్ఞాపికలు అందజేశారు. శ్రీమాన్ ఆరవెల్లి సీతారామాచార్య స్వామివారు శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవానికి సంబంధిం చిన మధుర ఘట్టాలను వ్యాఖ్యానం చేసి తన వ్యాఖ్యానంతో భక్తిని పంచగా కళాకారులు గానం చేసిన అన్నమాచార్య సంకీర్తనలు అల రించాయి. శ్రీ వేంకటేశ్వర కళ్యాణోత్సవంలో ఇంటిగ్రల్ ఎస్టేట్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు గ్రంధి రాజేష్, ఎస్. రమేష్, వి. సుధాకర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చైతు అండ్ చందు.. ఓవర్సీస్ అదుర్స్



ఏమైనా కాంబినేషన్స్ కు ఉండే క్రేజే వేరు. ముఖ్యంగా సినిమా బిజినెస్ విషయంలో ఇవి చాలా కీలకం అయిపోతున్నాయి. నాగ చైతన్య నటిస్తున్న లేటెస్ట్ మూవీ సవ్యసాచికి.. ప్రీ రిలీజ్ బిజినెస్ బ్రహ్మాండంగా జరుగుతోంది. మూవీ రిలీజ్ కి ఇంకా మూడు నెలల సమయం ఉన్నా.. ఇప్పటికే పలు ఏరియాల రైట్స్ విక్రయం అయి పోతున్నాయి. రీసెంట్ గా ఓవర్సీస్ రైట్స్ డీల్ ను ఏకంగా 3.25 కోట్ల రూపాయలకు ఫైనలైజ్ చేసుకున్నారనే వార్తలు షాక్ ఇచ్చేవే. ఎందుకంటే.. ఇంతమొత్తం కలెక్ట్ చేయాలంటే.. చైతు సినిమా దాదాపు 1 మిలియన్ డాలర్ల వరకూ గ్రాస్ ను తేవాల్సి ఉంటుంది. చైతు గత సినిమాలు ఈ స్థాయిలో పెర్ఫామ్ చేసినది లేదు. అయినా సరే ఇంత రేట్ రావడానికి కారణం.. దర్శకుడు చందూ మొండేటి అని చెప్పచ్చు. ఓవర్సీస్ లో ఈ డైరెక్టర్ కి మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. గతంలో ఇతను తీసిన కార్తికేయ.. ప్రేమమ్ చిత్రాలు యూఎస్ బాక్సాఫీస్ వద్ద బాగా పెర్ఫామ్ చేశాయి. అందుకే బయ్యర్లు ఇంతగా నమ్మకం పెట్టేసుకున్నారు. చైతు- చందూ కాంబినేషన్ లో వచ్చిన ప్రేమమ్.. మంచి సక్సెస్ సాధించింది. ఇప్పుడు సవ్యసాచి కూడా ముందు నుంచి ఆసక్తి కలిగిస్తూనే ఉంది. కాన్సెప్ట్ రివీల్ చేయకుండా.. పోస్టర్లతోనే దర్శకుడు ఆకట్టుకుంటున్నాడు. అందుకే సవ్యసాచిపై ఇంత భారీ మొత్తం పెట్టారు యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు. అయితే రేటు బాగానే వచ్చినా.. చైతు.. చందూ మొండేటిలకు మాత్రం భారీ టార్గెట్ సెట్ అయింది.

మెహబూబా పూర్తయింది

పూరీ జగన్నాథ్ కు ఓ సినిమా తీయడానికి మహా అయితే ఎంత టైం పడుతుంది? ఇదేమన్నా టఫ్ క్వశ్చనా ఏంటీ.. ఎన్టీఆర్ లాంటి హీరోతోనే మూడు నెలలో ముగించేశాడని తెలుసుగా అంటారా.. మరి తన కొడుకుతోనే మూవీ తీసేటపుడు ఇంకా ఫాస్ట్ గా తీసేస్తాడని ఎక్స్ పెక్ట్ చేయడంలో తప్పులేదు. కానీ వరుస ఫ్లాపుల దెబ్బ కారణంగా అనుకుంటా.. మెహబూబా విషయంలో పూరీ జగన్నాథ్ కాస్త ఎక్కువ సమయాన్నే తీసుకున్నాడు. చుట్టేస్తున్నాడనే విమర్శలు రాకుండా కాసింత అలర్ట్ బాగానే తీసుకున్నాడు. రీసెంట్ గా రిలీజ్ చేసిన టీజర్ కు కూడా మంచి స్పందనే వచ్చింది. ఇండో-పాక్ బోర్డర్ లో యుద్ధ సయమంలో లవ్ స్టోరీని పూరీ పిక్చరైజ్ చేసిన తీరు.. గ్రాఫిక్ ఎలిమెంట్స్ బాగానే ఉన్నాయి. ఆకాష్ పూరీ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి గుమ్మడికాయ కొట్టేశామంటూ.. ఊపిరి పీల్చుకుంటోంది ఛార్మి కౌర్. ఈ చిత్రానికి ప్రొడక్షన్ వ్యవహారాలను ఛార్మి మెయింటెయిన్ చేసిన సంగతి తెలిసిందే. అందుకే షూటింగ్ కంప్లీట్ అయిందంటే.. మొదట ఊపిరి పీల్చుకున్నది ఆమే. అందుకే పూరీ పూర్తి చేశాడని సంతోషించేస్తోంది.

పవర్ స్టార్ రోల్ లో నాచురల్ స్టార్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫుల్ టైం రాజకీయాల్లో బిజీ అయిపోయాడు. ఇప్పట్లో సినిమాలేవీ చేసే ఉద్దేశం లేదని క్లారిటీగా చెప్పేశాడు. కానీ పవన్ తో సినిమా చేద్దామనే ఆలోచనతో కొందరు డైరెక్టర్లు.. నిర్మాతలు చాలాకాలంగా వెయిటింగ్ లో ఉన్నారు. కొందరైతే పవన్ కు అల్రెడీ అడ్వాన్సులు కూడా ఇచ్చేశారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ అజ్ఞాతవాసి మొదలెట్టక ముందు నుంచే స్క్రిప్ట్ పని మొదలెట్టిన డైరెక్టర్లు ఉన్నారు. అలా పవన్ సినిమాను డైరెక్ట్ చేయడానికి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డైరెక్టర్లలో కందిరీగ ఫేం సంతోష్ శ్రీనివాస్ కూడా ఉన్నాడు. పవన్ తరవాత సినిమా చేయడానికి సిద్ధపడి ఉంటే అది సంతోష్ శ్రీనివాస్ ఎక్కువ ఛాన్స్ ఉండేది. మైత్రీ మూవీస్ బ్యానర్ పై ఈ సినిమా తీద్దామని ప్లాన్ చేశారు. ప్రస్తుతం పవన్ సినిమాలకు సెలవు చెప్పడంతో ఇదే కథతో నాచురల్ స్టార్ నానితో సినిమా తీయడానికి మైత్రి మూవీస్ టీం రెడీ అవుతోంది. ఇప్పటికే డైరెక్టర్ సంతోష్ శ్రీనివాస్ ఈ కథను నానికి నెరేట్ చేశాడని తెలుస్తోంది. నాని చెప్పిన చిన్నచిన్న మార్పులు చేసే పనిలో పడ్డాడు. మైత్రీ మూవీస్ నానిని ఎంపిక చేసుకోవడానికి కారణం వాళ్ల దగ్గర అతడి డేట్స్ రెడీగా ఉన్నాయి. నేను.. శైలజ ఫేం డైరెక్టర్ తిరుమల కిషోర్ తో ఓ సినిమా తీద్దామని మైత్రి వాళ్లు ఆలోచించి నాని డేట్స్ గతంలోనే తీసుకున్నారు. కాకపోతే తిరుమల కిషోర్ చెప్పిన స్టోరీకి నాని కనెక్ట్ అవ్వలేదు. దీంతో అతడు వేరే స్టోరీ రెడీ చేసే పనిలో పడ్డాడు. ఈలోగా పవర్ స్టార్ కోసం రెడీ చేసిన స్క్రిప్ట్ తో సంతోష్ శ్రీనివాస్ రెడీగా ఉన్నాడు. ఇటు డేట్స్.. అటు స్క్రిప్ట్ రెడీగా ఉండటతో సినిమా తీయడానికి రెడీ అయిపోయారు. అదీ సంగతి.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

చోడవరం, న్యూస్‌లీడర్: పట్టణంలోని శ్రీవిజ్ఞాన్ స్కూలులో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో చోడవరం, మాడుగుల, చీడికాడ తదితర మండలాల నుంచి 200 మందికి పైగా తల్లిదండ్రులు తమ పిల్లలతో హాజరై అక్షరాభ్యాస కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎంఎంకే రాజు మాట్లాడుతూ చాలా మంది పిల్లలకు అక్షరాభ్యాసాన్ని మామూలుగా చేపడతారని, అయితే తమ ఆధ్వర్యంలో వేద పండితులతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం వలన ఉన్నతులుగా ఎదిగేందుకు భగవంతుడు సహకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.జ్ఞానేశ్వరి, పలువురు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వడ్డాది వెంకన్న కళ్యాణోత్సవాలు ప్రారంభం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది వెంకటేశ్వరస్వామివారి 145వ వార్షిక కళ్యాణోత్సవాలు ఆదివారం రాత్రి అంకురార్పణతో ఘనంగా ప్రారంభమ య్యాయి. మార్చి 3 వరకు వారం రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. సోమవారం తొలి ఏకాదశి కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. తెల్లవారు మూడు గంటలకే స్వామి దర్శనానికి వేలాది మంది బారులు తీరారు. ఏకాదశి రోజునే స్వామిని దర్శించుకోవడానికి భక్తులు ఎక్కువ మంది ప్రాదాన్యం ఇచ్చారు. మెట్ల మార్గం, గుడివెనుక రహదారితో పాటు, ఆలయం ప్రదాన ద్వారం క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. పలువురు విఐపీలు, నాయకులు శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఎమ్మెల్యే రాజు స్వామివారిని దర్శించుకుని





కిక్కిరిసిన క్యూలైన్లు

పూజలు జరిపారు. క్యూలైన్లో శ్రీవారి దర్శనం కోసం నిరీక్షించే భక్తుల గోవింద నామస్మరణతో గిరిజాంబగిరి మారుమ్రోగింది. స్వామి ఉత్సవ విగ్రహాలను మండపంలో ఉంచి అర్చకులు సహస్రనామ, కుంకుమ పూజలు, హోమాలు నిర్వహించారు. రాత్రికి శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వరుడి విగ్రహాలను నూతన రథంపై



మెట్ల మార్గంలో భక్తులు

తిరువీదోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్మకర్త దొండా కన్నబాబు, ఈఓ ఎస్. వాసుదేవరావుల ఆద్వర్యంలో ఏర్పాట్లు చేశారు. చోడవరం సిఐ పర్యవేక్షణలో స్థానిక ఎస్ఐ కృష్ణారావు ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పలు వర్తక, స్వచ్ఛంద సంఘాల వారు భక్తులకు ప్రసాద వితరణ, అన్నదానం, త్రాగునీరు అందించారు.

సీతారామ విగ్రహాల ప్రతిష్టకు ఏర్పాట్లు

చీడికాడ, న్యూస్‌లీడర్: మండల కేంద్రం చీడికాడలో పునర్నిర్మించిన సీతారామాలయంలో సీతారామ విగ్రహాల ప్రతిష్టకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దశాబ్దాల చరిత్ర కలిన ఈ ఆలయం శిథిలావస్థ స్థితికి చేరడంతో గ్రామ ఉప సర్పంచ్ ఎర్రా అప్పారావు ఈ ఆలయాన్ని పునర్నిర్మించేందుకు పది లక్షలు తన సొంత నిధులతో ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు. పాత ఆలయాన్ని తొలగించి శంకు స్థాపన ఏడు నెలలకే గ్రామస్తుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్త యిందని, అయితే ఆలయ నిర్మాణానికి రాజకీయాలు చోటు చేసుకోవడంతో నిర్మాణం నిలిచిపోయిందని, ఇలా సుమారు మూడు సంవత్సరాలు నిలిచిన పనులను ఏ విధంగా పూర్తి చేయాలో అనుకున్న సమయంలో ఎర్రా అప్పారావుకు విశ్రాంత ఉపాధ్యాయుడు సిరికి దేవానంద్ 75వేలు విరాళాలు ఇవ్వడంతో తిరిగి నిర్మాణ పనులు ప్రారంభించగా అదే స్ఫూర్తితో మరి కొందరు దాతలు విరాళాలు ఇవ్వడంతో ఏడాదిలోపే ఆలయం పూర్తయి ందని ఆయన చెప్పారు. రాముని సంకల్పాన్ని నా ద్వారా నెరవేర్చుకున్నారని, దీనికి గ్రామస్తులు, దాతలు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. సోమవారం నుంచి ఆలయంలో పూజా కార్యక్రమాలు మొదలవుతున్నాయని, మొదటి రోజు సోమవారం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షాధారణ, అఖండ దీపతాపన, స్వచ్ఛ గ్రహణం, అంకుర్పారణ, యాగశాల ప్రవేశం, గ్రహ మహోత్సవం, మండల మండపరాధానలు, జలాధివాసం, అగ్ని ప్రతిష్టాపన, అవి సంఘ హోమాలు, నీరాజనం, మంత్రపుష్పం, నేదస్వస్తి, రెండవ రోజు మంగళవారం నిత్యార్చనలు, మూలమంత్ర హోమాలు, పారాయణాలు, క్షీరాధివాసం, త్రికరణ పూర్వక సూర్య నామస్కారాలు, వేనాది వాసం,లక్ష్మీ కుంకుమార్చనలు, 28వ తేదీన పారాయణాలతో సామ్రాజ్య పట్టాభిషేక పూర్వక అర్చనలు, మార్చి ఒకటిన రత్న వ్యాసం, యంత్ర ప్రతిష్టలు, శిఖర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టలు, పూర్ణ హారతి హోమాలు, దృష్టికుంభం, దర్పదర్శనం, సర్వదర్శనం తదితర కార్యక్రమాలతో వైభవంగా సీతారాముల కళ్యాణం పండిత సత్కారం, కార్యక్రమాలతో అత్యంత వైభవంగా ఆలయంలోని విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహస్తున్నామన ఆలయ ధర్మకర్త, గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర అప్పారావు తెలిపారు.



మాట్లాడుతున్న ఉప సర్పంచ్ అప్పారావు

విగ్రహాల ప్రతిష్టకు సిద్ధమైన సీతారామాలయం

భక్తి శ్రద్ధలతో వెంకటేశ్వరుని విగ్రహ ప్రతిష్ట

ముసగపాక, న్యూస్‌లీడర్: మండలంలోని చూచుకొండ గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇక్కడ తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయశాఖ ఆర్థిక సాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా దేవాలయం నిర్మించారు. ఈ దేవాలయంలో వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టను దత్త పీఠాధిపతి స్వామి లోకేశ్వర ఆనందవారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించిన వెంకటేశ్వరుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కె.విష్ణుమూర్తి,



కె.సత్యవతి, సమరసత సేవా ఫౌండిషన్ డివిజన్ కన్వీనర్ ఆదారి గంగాధర్, గంగుపాం నాగేశ్వరరావు, దాడి రాజేశ్వరి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వాడ్రాపల్లిలో శ్రీనివాసుని కళ్యాణం



ముసగపాక, న్యూస్‌లీడర్: మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలోని కొండపై వెలసిని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని దేవాల యంలో సోమవారం ఉదయం స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛర ణలో నూతనంగా తయారు చేయించి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాల యంలో కళ్యాణం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. అలాగే మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం, సాయంత్రం పలు ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ పిల్లి సూర్యనారాయణ, కార్యదర్శి అనసూరి నాయుదుల అధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎంపీపీ ఆదారి మంజు, మళ్ల వరహా నర్సింగరావు, కాండ్రేగుల నూకరాజు, కొయిలాడ దశావతారం, మళ్ల శేషు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్సార్ సీపీ నాయకులు

మాడుగుల, న్యూస్‌లీడర్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తం చేపడుతున్న ప్రజా సంకల్పయాత్రలో మాడుగుల మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు గొల్లవిల్లి సంజీవరావు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు సోమవారం ఉదయం ఒంగోలు పరిసర ప్రాంతాలలో వైఎస్ జగన్‌తో ప్రజా సంకల్పయాత్రలో పాల్గొన్నారు. ఈ విషయంపై గొల్లవిల్లి సంజీవరావు మాట్లాడుతూ వైఎస్ జగన్‌తో ఈ పాదయాత్ర చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ పరిస్థితిని బట్టి చూస్తే రానున్న రోజులలో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ యాత్రలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మూడు రోజులపాటు ఈ యాత్రలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.



జగన్‌తో సంకల్పయాత్రలో పాల్గొన్న సంజీవరావు



శ్రీదేవికి ఘన నివాళులు

మునగపాక, న్యూస్‌లీడర్: ప్రముఖ సినీనటి శ్రీదేవికి మునగపాకలో ఘనంగా నివాళులు అర్పించారు. మునగపాక పీఏసీఎస్ కార్యలయంవద్ద ఏర్పాటు చేసిన సంతాప సభలో ముందుగా శ్రీదేవి చిత్రపటానికి పూలమాలలువేసి పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీదేవి తెలుగు చిత్రసీమలో నటించిన చిత్రాలు, ఆమె నటన అద్భుతమని ఆమె భౌతికంగా లేకపోయిన అందరి హృదయాల్లో మంచి స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు కాండ్రేగుల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు నడిపేవారు నిబంధనలు పాటించాలి

ఎస్ఐ స్వామినాయుడు

మునగపాక, న్యూస్‌లీడర్: వాహనాలు నడిపే వారంతా తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని మునగపాక ఎస్ఐ అల్లు స్వామినాయుడు అన్నారు. మునగపాక ప్రధాన రహదారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న సుమారు 40 మందికి అపరాధ రుసుములు విధించామని స్వామినాయుడు తెలిపారు. అలాగే ప్రతీ ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ స్వామినాయుడు

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలంలో ఎన్.పొన్నవోలు పంచాయతీ ఓంద్రువీధిలో సోమవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో సమరసత సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో ఐదు లక్షలతో నిర్మించిన సీతారామస్వామివారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వేద పండితులు జరుగుబిల్లి సుబ్బారావు, నున్న వాసులచే విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాడుగుల శాసన సభ్యులు బూడి ముత్యాలనాయుడు, మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, కొత్తకోటకు చెందిన రాజన్న ఫౌండేషన్ అధినేత రాజన్న, ఎంపీపీ ఓంద్రు గంగమ్మ కృష్ణ, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ల వెంకటరావు, ఎంపీటీసీలు ఉండూరు దేముడు, సందారపు సన్యాసిరావు, శ్రీనాధు మధు, గండి శ్రీనివాసరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.పొన్నవోలు సర్పంచ్ ఏదిరి ఈశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు తాళపురెడ్డి వెంకట రాజారాం, గండి పదాల శ్రీనివాసరావు, యన్నంశెట్టి సత్యారావు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఏకరూపు దుస్తుల పంపిణీ

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలంలో కేజే పురం జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఉదయం స్కూలు కమిటీ ఛైర్మన్ అల్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో 320మంది విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూపు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏసుదాసు, ఎంపీటీసీ రాపేటి నారాయణమ్మ, గోవిందమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు కర్రి నాగమణి, మాజీ తెలుగుయువత అధ్యక్షుడు అల్ల శివకుమార్, నీటి సంఘం ఉపాధ్యక్షుడు ఆదారి శ్రీనివాసరావుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల ప్రారంభం



వెంకన్న కొండపై సీసీరోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాదిలో సోమవారం ఎమ్మెల్యే రాజు పలు సీసీరోడ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. సుమారు కోటిన్నరతో నిర్మించిన గ్రామంలోని సీసీరోడ్లను, రూ.50లక్షలతో వెంకన్న కొండపైకి నిర్మించిన సీసీరోడ్లను ఆయన ప్రారంభించారు. స్థానిక దొరబాబు కాలనీ వద్ద, కొండపైన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డాది గ్రామాభివృద్ధికి, ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. సాయిబుల వీది నుండి కొండపైకి వెళ్లే రోడ్డును ఉత్సవాల అనంతరం నిర్మిస్తామన్నారు. ఆలయానికి చేరుకోగానే ఎమ్మెల్యేకి ధర్మకర్త దొండా కన్నబాబు,దేవాదాయ అధికారులు,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తహశీల్దార్ కేవివి శివ, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, దర్మకర్త కన్నబాబు, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు,డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, జి.కోటేశ్వరరావు, డి.అప్పలనాయుడు, వియ్యపు అప్పారావు,తమరాన దాసు, ఈవో ఎస్.వాసుదేవరావు,తదితరులు పాల్గొన్నారు.

మొరాయించిన సౌరపథకం

కే.డి.పేట, న్యూస్‌లీడర్: సౌరశక్తి క్రింద ఏర్పాటుచేసిన పథకాలు మొరాయిస్తుండడంతో రైతన్న దీలా పడ్డాడు. పంటలకు సాగునీరందక ఆవేదన చెందుతున్నాడు. అధికారులకు విన్నవించినా ఫలితంలేదు. గొలుగొండ మండలంలో సుమారు 30 మంది రైతులు సౌరశక్తి పథకం క్రింద పంపుసెట్లు ఏర్పాటుచేసుకున్నారు. వీటిలో కొన్ని మరమ్మత్తులకు గురయ్యాయి. ఎ.ఎల్.పురం, చిన్నయ్యపాలెం, గింజర్తి గ్రామాల రైతులకు చెందిన సౌర పథకాలు మరమ్మత్తులకు గురవ్వడంతో సాగునీటికి అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం రాయితీపై అందజేసిన ఈ పథకం ఒక్కింటికీ రైతులు రూ 50వేలు చెల్లించారు. ఐదేళ్లపాటు ఈ పథకం ఎటువంటి మరమ్మత్తుకు గురైనా తక్షణమే చర్యలు చేపట్టాల్సిందే. ఐదు నెలలుగా ఈ పథకం మొరాయించిందని, ఆన్‌లైన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు వాపోతున్నారు. ఎ.ఎల్.పురం రైతు చింతల కన్నబాబు ఏడు నెలలుగా తన సౌరపథకం మరమ్మత్తుకై ఫిర్యాదులు చేస్తూనే వున్నాడు.



విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండిగా ఉంటే తమడిమాండ్ల సాధన కోసం సమ్మెను కొనసాగిస్తామని సిఐటీయు ఆధ్వర్యంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటీయు నాయకులు నాయకులు డి.సత్తిబాబు మాట్లాడుతూ పేసురేటు రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకానికి శంకుస్థాపన



నాతవరం, న్యూస్‌లీడర్: నాతవరం మండలం ఎస్సీకాలనీలో పలువురి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంకు నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణలు శంకుస్థాపనలు చేశారు. సోమవారం నాతరం గ్రామ ఎస్సీ కాలనీలో వద్దు లోవతల్లి, బిసి కాలనీలో సుర్ల రమణమ్మాల గృహనిర్మాణాలకు సంబంధించిన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరితగతిన గృహాలు నిర్మించుకోవాలన్నారు. దీనికి ప్రభుత్వ సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, స్థానిక ఎంపిటిసి అపిరెడ్డి మాణిక్యం, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, ఇటంశెట్టి సీతారాం, గంగరాజు పాల్గొన్నారు.

'మార్చి 31లోగా రోడ్లు, మరుగుదొడ్లు పూర్తిచేయాలి'

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ మాట్లాడుతూ మండలం మొత్తం 29 గ్రామాలు నూరు శాతం సీసీ రోడ్లు మరుగుదొడ్లు మార్చి నెల 31లోపు పూర్తి చేయాలన్నారు. సాక్షర భారతి కేంద్రాల్లో పిల్లలకు విద్య నేర్పడం అనేది మంచి విషయమని సాక్షర భారతి ఆశ వర్కర్లకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బలరాముడు ఈఓఆర్డీ వాసుదేవరావు ఎంపీపి బీలా అప్పారావు స్వామిశేఖర్ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎంపీపీ రాజాన రమేష్ కుమార్

ప్రారంభమైన విద్య, వైజ్ఞానిక ప్రదర్శన

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం పెదబొడ్డేపల్లిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో సోమవారం పిఆర్‌టీయు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు(జమీలు) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఎంతో ఎత్తుకు ఎదగాలన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల మేధస్సు మరింత మెరుగుపడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నర్సీపట్నంలో చేపట్టడం మంచి పరిణామ మన్నారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి



విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు



జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సన్యాసిపాత్రుడు

ప్రదర్శనలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు తన యొక్క ప్రతిభను, ఆలోచనలను ఈ వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా తెలియజేయవచ్చునన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ, ఎంఇఒ సాయిశైలజ, పిఆర్‌టీయు నాయకులు డి.జి.నాథ్, సెయింట్ ఆన్స్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మోదకొండమ్మ అమ్మవారి పాదాలకు సిమెంట్ రోడ్డు



సిమెంట్ రోడ్డు వేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని కేజేపురం గ్రామంలో పలు ఆలయాలకు భక్తులు వెళ్లేందుకు సర్పంచ్ పెంటకోట అప్పారావు ఆధ్వర్యంలో పంచాయతీ సభ్యుల సహకారంతో ఆలయాలకు సిమెంట్ రోడ్డు నిర్మాణాలను చేపట్టారు. ఇప్పటికే మరిడిమాంబ పాదాలకు, రాధాకృష్ణ ఆలయాలకు, మైసమ్మతల్లి ఆలయానికి సీసీరోడ్డు నిర్మాణం చేశారు. ప్రస్తుతం యల్లపువారి పొలాల మధ్య వెలసి ఉన్న మోదకొండమ్మ అమ్మవారి పాదాలకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి అచ్చింనాయుడు, రాపేటి జోగినాయుడు పాల్గొన్నారు.

లారీ బోల్తా: తప్పిన ప్రమాదం

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలో తాళ్లపాలెం జాతీయ రహదారిపై మామిడివాక గెడ్డ బ్రిడ్జి సమీపంలో ఎలమంచిలి వైపు నుంచి వస్తున్న లారీ సోమవారం ఉదయం బోల్తా పడింది. లారీ బోల్తా పడిన సంఘటనా స్థలానికి సమీపంలో కరెంటు స్తంభాలు ఢీకొని ఉంటే చాలా పెద్ద ప్రమాదమే జరిగేదని, త్రూటిలో ప్రమాదం తప్పిందని పలువురు స్థానికులు అంటున్నారు. డ్రైవర్ నిద్రమత్తులో లారీని నడపడం వలనే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.

రూ. 5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

మునగపాక, న్యూస్‌లీడర్: మునగపాక బీసీ కాలనీలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీపీ దాసరి గౌరిలక్ష్మి చెప్పారు. ఈ మేరకు సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఆమె భూమి పూజ నిర్వహించారు. ఎన్ఆర్‌జీఎస్, పంచాయతీ, ఎమ్మెల్యే నిధులు కలిపి ఇక్కడ సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు గౌరిలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టెక్కలి రమణబాబు, దాసరి అప్పారావు, ఆదారి జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం